# UNIVERSAL MEDIA

*OY!*

II HALF

Sc.58, ('A & 'B) Heroine House Ext/Eve

ఉదయ్ Terrace మీద dullగా నిలబడివున్నాడు..

Flash cut...

మావయ్య: ఉదయ్...యిది క్యాన్సరే...
but nothing to worry...
hundred percent curable..

ఉదయ్ రియాక్షన్...

ఈ రకమైన cancer ladiesలో
యిప్పుడు చాలా common..
వాళ్ళు face చేస్తున్న stress, strain,
pressures వల్ల...
reports యిక్కడ వదిలేసి వెళ్ళు..
నేను చూస్తాను..
నువ్వేం కంగారుపడకు

Terrace మీద ఉదయ్ dullగా వున్నాడు...

సంధ్య వచ్చింది...
ఉదయ్ ఆమెని చూసి avoid చేసి వెళ్తున్నాడు

సంధ్య: నిజం ఉదయ్...నేను beachకి వచ్చాను...
కానీ కొంచెం late... నువ్వు యింకొంచెం
సేపు వుండుంటే...

ఉదయ్: లేదు...దాని గురించి కాదు...
యిది వేరే...

అని మెట్లు దిగుతున్నాడు...

సంధ్య: ఓయ్..

అని పిలిచింది...

ఉదయ్ ఒక్క క్షణం ఆగాడు..
feelతో వున్నాడు..
Silentగా మెట్లు దిగుతుంటే..

ఓ.బి. సంధ్య: నిన్నటినుంచి sorry చెప్తున్నా...
యింత అలగడం అన్యాయం...
very very sorry...

ఉదయ్ రియాక్టవకుండా వెళ్ళిపోయాడు
సంధ్య disappointedగా నిలబడివుంది..

-cut to-

Sc.59 Heroine House Ext/Day

కృష్ణుడు ఎంటరయ్యాడు...
లోపలికి రావడానికి భయపడుతూ...
old పని మనిషిని చూసి whistle వేశాడు...
ఆవిడకి వినిపించలేదు...
కృష్ణుడు దాక్కుంటూ అమె దగ్గరికొచ్చాడు...
ఆమె చూసింది...

కృష్ణుడు: ఇందాకటినుంచి whistle వేస్తుంటే చూడవేంటమ్మా...

పని: విజిల్ వేస్తే చూసే వయసా బాబూ నాది...

కృష్ణుడు రియాక్షన్...

కృష్ణుడు: యింట్లో ఎవరెవరున్నారు..?

పని: ఎవరూ లేరు...

కృష్ణుడు: అవునా...

అని రిలాక్సయ్యి లేచాడు..

పని: ఉదయ్ పొద్దునే ఆఫీస్‌కి వెళ్ళిపోయాడు.. సంధ్య యిప్పుడే ఉదయ్ ఆఫీస్‌కి వెళ్ళింది

Shockతో..

కృష్ణుడు: అవునా...

అని హడావుడిగా బయటికొస్తూ..

సంధ్య అక్కడ వీణ్ణి MDగా చూస్తే అంతే సంగతులు

అని phone dial చేశాడు...

-cut to-

Sc.60, ('A & 'B) Rising Sun Finance E-I/Day

Vibrate అవుతున్న ఫోన్ మీద నుంచి
pan చేస్తే,,
ఉదయ్ తన సీట్లో dullగా కూర్చుని
ఆలోచిస్తూ వున్నాడు..
ఫోన్ ఎత్తట్లేదు..

ఆఫీస్ బయట సంధ్య ఆటోలో వచ్చి
దిగింది..

| | | |
|---|---|---|
| కృష్ణుడు ఫోన్ పట్టుకుని... | కృష్ణుడు: | రేయ్... ఫోన్ ఎత్తరా... |

అని tension పడుతున్నాడు..

Interceptలో...
ఉదయ్ ఆలోచిస్తూవున్నాడు...
సంధ్య ఆఫీస్‌లోకి వస్తోంది...
కృష్ణుడు tension పడుతున్నాడు...

Reception దగ్గర stool ఎక్కుతూ

| | | |
|---|---|---|
| | నాన్సీ | ఈ దుమ్ము చూస్తే ఎండీగారు చంపేస్తారు.. |

అని ఉదయ్ ఫోటో తుడవడం start
చేసింది..
సంధ్య లోపలికి వస్తోంది...

కృష్ణుడు tension పడుతున్నాడు...

| | | |
|---|---|---|
| రింగవుతున్న ఫోన్ తీసి చిరాగ్గా... | ఉదయ్: | ఏంట్రా.. |

నాన్సీ stool పైనుంచి దిగింది...
సంధ్య ఉదయ్ ఫోటో చూసేస్తుందన్న
timeకి ఉదయ్ ఆమెకి అడ్డుగా వచ్చాడు..

| | | |
|---|---|---|
| ఆయాసంతో... | ఉదయ్: | ఏంటిక్కడ? |
| | సంధ్య: | నువ్వేంటి రొప్పుతున్నావ్...? |
| | ఉదయ్: | full work...<br>మనం అటెళ్దాం..మా MD చూస్తారు... |
| అని పక్కకి తెచ్చాడు.. | | |
| | సంధ్య: | సంధ్య వచ్చిందని చెప్పు.. shake అవుతాడు |
| | ఉదయ్: | సరేగానీ నువ్విక్కడికెందుకొచ్చావ్? |
| | సంధ్య: | నీతో ఓ విషయం మాట్లాడాలి..<br>restaurantకి వెళ్దామా.. |
| surpriseగా రియాక్టయి.. | ఉదయ్: | సరే.. పద |
| | సంధ్య: | permission తీసుకోవా...? |
| నాన్సీని చూసి.. | ఉదయ్: | నాన్సీ... |
| సంధ్య రియాక్షన్.. | | i'm out for lunch.. |
| దగ్గరికొస్తూ.. | నాన్సీ: | ok sir.. |

నాన్సీని చూసి..

ఉదయ్‌తో..చిన్న నవ్వుతో.. సంధ్య: అ రోజు office దుమ్మా కొట్టడానికి ఈ అమ్మాయినేనా చంపేశావు

ఉదయ్ నవ్వాడు..

సంధ్య నవ్వుతూ ఉదయ్‌కి చిన్న pat యిచ్చింది...

నాన్సీ రియాక్షన్...

-cut to-

Sc.610 Beach Road Ext/Day

రోడ్లో సంధ్య, ఉదయ్ నడుస్తూ...

సంధ్య: ఏంటి... lunch.. restaurantలో...
మీ యింట్లో paying guestగా వున్నానని
ఎక్కడికి పిలిస్తే అక్కడికొస్తాననుకుంటున్నావా...
యిలాంటిదేదో అంటావనుకుంటే..
నువ్వేంటి అడగ్గానే simpleగా పద అన్నావ్...
మీ హైదరాబాద్ అబ్బాయిలు...

అని ఉదయ్ వైపు చూస్తే..
silentగా వున్నాడు..

అబ్బా... యింకా నా మీద అలక పోలేదా..
మగాళ్ళు అలిగితే బావుండరు...
అలగడం ఆడవాళ్ళ జన్మహక్కు..
అందులో చాలా రకాలున్నాయి..
కొత్త చీర కొనివ్వలేదనుకో..పాత చీర
కట్టుకుని కొంగు తల కింద పెట్టుకుని నేల మీద
పడుకోవడాన్ని కొంగలక అంటారు..
పుట్టింటికి వెళ్తానన్నప్పుడు కాదంటే
భోరుమని ఏడిస్తే దాన్ని పొంగలక అంటారు..
ఇక twenty first century అలకులున్నాయి...
karate అలక...

కోపంగా... ఉదయ్: అబ్బబ్బా... కాస్త silentగా వుండలేవా..

సంధ్య: I hurt...
అలా అంటే నేను అస్సలు మాట్లాడను

ఉదయ్: నువ్వు...

సంధ్య: yes.. చూద్దామా...అస్సలు మాట్లాడను..
game..మనిద్దరిలో ఎవరు ముందు మాట్లాడితే
వాళ్ళు ఓడిపోయినట్టు...
and the game starts now

-cut to-

## Sc.61A Beach Restaurant Int/Day

ఉదయ్, సంధ్య Restaurantలోకి
enter అయ్యారు

MS వచ్చి..

MS: hello...welcome back...
ఆ రోజు మీ గురించి నేను pray చేశాను..
please

అని table చూపించాడు
ఇద్దరూ కూర్చున్నారు..

MS: water..regular or mineral?

సంధ్య bottle అని చేత్తో చూపించి
సైగ చేసింది..
ఎక్కువ డబ్బు, ఓకేనా..అన్నట్టు ఉదయ్
సంధ్యని సైగతో అడిగాడు...
ఓకే అన్నట్టు సంధ్య సైగ చేసింది...

షాక్‌తో ఇద్దరినీ చూసి..

MS: ఆ రోజు luckyగా signals
దొరికాయన్నమాట..
menu...

అని menu card ఉదయ్‌కిస్తే...
సంధ్యకిమ్మని సైగ చేశాడు..
సంధ్య menuలో item చూపించి రెండు
order చేసింది..
MS out అయ్యాడు

జీసస్ ఫోటో దగ్గర... MS: jesus...నీ jurisdictionలో అన్యాయం
జరుగుతోంది.. వాళ్ళకి లోపల ఏదో
wire loose connection అనుకుంటా...
మాట మీటలా కొట్టుకుంటోంది...
నిలబడేలా చూడు..

అని pray చేశాడు..

సంధ్య గ్లాసులో వేళ్ళు పెట్టి నీళ్ళు ఉదయ్
మీద చల్లింది..
ఉదయ్ తుడిచేసుకున్నాడు..

MS food తెచ్చి పెట్టాడు..
ఉదయ్ తింటుంటే సంధ్య అతని ప్లేట్‌లోంచి
తీసుకుని తింది...
ఉదయ్ రియాక్టవ్వలేదు...
సంధ్య తింటుంటే పొలమారింది...
ఇబ్బంది పడుతోంది..
ఉదయ్ పట్టించుకోవట్లేదు...
సంధ్య దగ్గుతోంది...
అయినా అతను పట్టించుకోవట్లేదు..
సంధ్య మొహం ఎర్రగా మారిపోయింది...
Control తప్పి కింద పడిపోయింది...
ఉదయ్ గభాల్న లేచాడు...

ఉదయ్: సంధ్యా.. సంధ్యా...

అంటూ కంగారుగా ఆమెని పట్టుకున్నాడు..

| | | |
|---|---|---|
| నవ్వుతూ... | సంధ్య: | నేనే గెలిచాను... |
| జీసస్ ఫోటో దగ్గర, టక్కున తిరిగి.. | MS: | గెలిపించింది ఆ దేవుడు |

ఉదయ్ నవ్వుతూ సంధ్యని కొట్టబోతే
పరిగెత్తింది..
ఉదయ్ chase చేశాడు...

-cut to-

Sc.61B Beach Int/Day

ఉదయ్, సంధ్య beachలో పరిగెడుతున్నారు...
సంధ్య పెద్దగా నవ్వుతూ అతని నుంచి
తప్పించుకుంటోంది..
సంధ్యకి ఒక కర్ర దొరికింది...
సంధ్య ఉదయ్‌ని chase చేసింది...
ఉదయ్ పరిగెత్తాడు..
పరిగెడుతున్న ఉదయ్ వెనక్కి తిరిగి చూసి..
షాక్‌తో ఆగిపోయాడు..
రివీల్ చేస్తే సంధ్య కింద పడిపోయివుంది...

-cut to-

Sc.62 Nature Cure Centre Int/Day

ఉదయ్ మావయ్యతో roomలో వున్నాడు
ఉదయ్ చాలా hyperగా వున్నాడు

| | | |
|---|---|---|
| మావయ్యతో... | ఉదయ్: | మావయ్యా...please... ఎంత డబ్బు ఖర్చయినా పరవాలేదు...ఎక్కడికైనా తీసుకెళ్దాం.. తనని foreignలో best doctorకి చూపిద్దాం.. please మావయ్యా.. ఏదో ఒకటి చేయండి.. |
| | మావయ్య: | ఉదయ్...తను faint అయింది నీరసం వల్ల.. ప్రతి రోజూ ఏదో ఒక దేవుడి పేరు మీద ఉపవాసం వుంటుందంట.. యిది దాని వల్లే.. తనకున్న జబ్బుకీ దీనికీ సంబంధం లేదు.. |

ఉదయ్ కొంచెం relax అయ్యాడు
ఇద్దరి మధ్య చిన్న silence..

| | | |
|---|---|---|
| Feel అవుతూ | ఉదయ్: | తనకే ఎందుకు రావాలి మావయ్య ఈ disease.. ఎంత పద్ధతిగా వుంటుందో తెల్సా.. ఏది పడితే అది తినదు.. అన్ని ఆరోగ్య జాగ్రత్తలే... పూజలు, వ్రతాలు ఎన్నో చేసింది...దేవుడెందుకిలా చేశాడు.. అడ్డమైన గడ్డి తింటాను.. నా కసలు పద్దతే లేదు..నాకిచ్చుండొచ్చుగా... యిల్లు, కాలేజ్ తప్ప తనకి వేరే ప్రపంచం తెలీదు... future కోసం పైసా పైసా పోగుచేస్తోంది... తను lifeలో యింకా ఏం చూడలేదు మావయ్యా |

మావయ్య: అయితే నువ్వు తీస్కెళ్ళు...
సంధ్య ఏమేం చూడాలనుకుంటుందో అన్నీ
చూపించు...
అన్ని సరదాలు తీర్చు..
తనకి పరిచయం లేని సంతోషాల్ని
సంబరాల్ని పరిచయం చెయ్యి...
ఎప్పుడూ happyగా వుండేట్టు చూడు..
ఉదయ్... ఆనందం కన్నా గొప్ప
medication లేదు...
make her laugh...
make her live...

ఉదయ్: వేలికి రక్తం వస్తేనే తట్టుకోలేక కళ్ళు తిరిగి
పడిపోయింది..
ఈ విషయం తెలిస్తే..

-cut to-

Sc.62A Nature Cure Centre Ext/Day

ఉదయ్ సంధ్య దగ్గరికి నడుస్తున్నాడు..

voice overలో... మావయ్య: అయితే చెప్పకు..

ఉదయ్ చేతిలో మందులున్నాయి...

ఈ మందు regularగా యివ్వు...
బలానికని చెప్పు...
problem ఏంటో చెప్పకు..

సంధ్య దగ్గరికొచ్చాడు...

సంధ్య: డాక్టర్ ఏమన్నారు...?

ఉదయ్ blankగా చూస్తున్నాడు...
లోపల మావయ్య reports చూసి..
నుదుటి మీద చెమట తుడుచుకున్నాడు..
సంధ్య ఉదయ్‌ని చూస్తోంది...

ఉదయ్: నువ్వు ఒక వారంలో చచ్చిపోతావంట

సంధ్య రియాక్షన్...

నువ్వే కాదు నేను కూడా చచ్చిపోతానంట
ఈ వారంలో నువ్వు ఏమేం
చెయ్యాలనుకుంటున్నావో చెప్పు

సంధ్య నవ్వింది

-cut to-

Sc.63 Heroine House Int/Day

ఉదయ్ paper, penతో కూర్చునివున్నాడు
సంధ్య ఆలోచిస్తూ.. నవ్వింది..

ఉదయ్: అరె... చెప్పు...

సంధ్య: ఆ... cigarette తాగాలి

Jump cut...

పవన్ కళ్యాణ్ సినిమా first day first show చూడాలి

Jump cut...

ఏదైనా చిన్న దొంగతనం చేసి ఆ thrill enjoy చేయాలి...

Jump cut...

helicopter ఎక్కాలి...

Jump cut...

gate నుంచి నా room దాకా నువ్వు నన్ను మోసుకెళ్ళాలి..

Jump cut...

ఉదయ్ paper, pen పక్కన పెట్టాడు..
Backgroundలో సంధ్య parents, grandparents ఫోటోలున్నాయి...

ఉదయ్: ఇవన్నీ చిన్నచిన్నవి... యివి కాదు..
ఎక్కడికన్నా వెళ్ళాలని లేదా...
paris, london...

టేబుల్ మీదున్న globeని తిప్పుతూ...
ఆపి...
రెండు వేళ్ళు globe మీద పెట్టి...

| | | |
|---|---|---|
| | సంధ్య | ఒకే timeలో రెండు వేర్వేరు placesలో<br>వుండాలి..అది చేయగలవా... |
| ఉదయ్ ఆమె చేతిలోంచి globeని<br>తీసుకుని.. | | |
| | ఉదయ్: | అలా కాదు...any particular place... |
| | సంధ్య: | అదేం లేదు... |
| అని అస్థికలు చూసి... | | ఆ... కాశీ కెళ్ళాలి..<br>చచ్చిపోయేలోపల కాశీకెళ్ళి ఈ అస్థికలు<br>గంగలో కలపాలని నా కోరిక |
| అని pause యిచ్చి | | |
| | | కానీ అదిప్పుడే వద్దులే....<br>నాకు అరవై ఏళ్ళు వచ్చిన తర్వాత నేనే వెళ్తా |
| | ఉదయ్: | లేదు లేదు.. యిప్పుడే వెళ్దాం.. నేను తీస్కెళ్తా |
| | సంధ్య: | అలా కాదు...<br>దానికోసం నేను హుండీలో<br>డబ్బులు దాస్తున్నా....<br>వాటితోనే వెళ్ళాలి...అది మొక్కు.<br>పైగా ఏ planning లేకుండా వెళ్ళాలి.. |

ఉదయ్:	అలాగే తీస్కెళ్తా..ఈ డబ్బుల్తోనే వెళ్దాం..

అని హుండీ తీసుకున్నాడు...

సంధ్య:	ఆ డబ్బులు సరిపోవు...

ఉదయ్:	నేను తీస్కెళ్తాను...నన్ను నమ్మి నాతోరా...

సంధ్య ఆలోచిస్తోంది...

పద... ready అవ్వు..

అని ఆమెని గదిలోకి తోసి...
పైకెళ్ళాడు..

కట్ చేస్తే...

Sc.63A Heroine House E-I/Day

ఉదయ్ bag, guitar తీసుకుని రెడీ
అయ్యి కిందికొచ్చాడు..
సంధ్య కూడా bag తీసుకుని వచ్చింది..

Door lock చేస్తుంటే సంధ్య dull
అయ్యింది

సంధ్య: కాశీకెళ్ళాలంటే రాసి పెట్టుండాలని మా బామ్మ
చెప్పేది.. మా familyకి కాశీకి అచ్చిరాదు..

ఉదయ్ రియాక్షన్..

మా తాతయ్య చనిపోయిన తర్వాత కాశీలో
అస్థికలు కలపడానికి వెళ్తున్నప్పుడు
accidentలో మా అమ్మా నాన్న చనిపోయారు..
ఆ ముగ్గురి అస్థికలు కాశీలో కలపాలని
మా బామ్మ train tickets book చేసుకుంది...
రేపు ప్రయాణమనగా యివాళ చనిపోయింది..రీ
యిప్పుడా బాధ్యత నా మీదుంది..
కానీ కాశీ చేరేలోపల నిజంగానే నేను
చచ్చిపోతానేమో..

అని చాలా emotionalగా చెప్పి
సంధ్య move అయ్యింది...
ఉదయ్ రియాక్షన్...

-cut to-

Sc.64 Kolkata Shipyard Ext/Day

Sc.65 Bunk Beds, Ship Int/Day

Sc.66 Ship Deck Ext/Day

Sc.67 Ship Deck Ext/Day

Sc.68 Ship Deck Ext/Day

Sc.69 Ship Deck Ext/Day

Sc.70 Ship Deck Ext/Day

Discussion between Uday & Sandhya
about marriage, Thaali, kids names etc.

Heroine says that thaali is like dog belt

Sc.71 Ship Deck Ext/Day

Sc.72 Ship Deck Ext/Day

Sc.73 Bunk Beds, Ship Ext/Day

Sc.74 Ship Deck Ext/Day

Sc.74Apb Ship Deck Ext/Day

**Song**

Sandhya removes her specs...
(instead of loosening her hair)
and dances her happiness out...

Sc.75 Bunk Beds, Ship Ext/Day

Sc.75A | Ship Deck | Ext/Day

Background...
Vinayaka Chaviti celebration
atmosphere..
with no one around...

సంధ్య: భూమ్మీద మనిద్దరమే వున్నట్టనిపిస్తోంది..

Sc.76 Kolkata Shipyard Ext/Day

ఉదయ్, సంధ్య ship దిగారు..
హార్బర్‌లో నడుస్తుంటే వాళ్ళ ముందు నుంచి
ఇద్దరు ఒక gunny bagని మోసుకెళ్ళారు...
ఉదయ్‌కి ఒక వైపు గోడ మీద అన్నవరం
సినిమా poster కనిపించింది..
పోస్టర్ దగ్గర ఇద్దరు మాట్లాడుకుంటున్నారు...
ఉదయ్ సంధ్యని వుండమని..
వాళ్ల దగ్గరికెళ్ళాడు...

Poster మీద timings చూసి...

| | | |
|---|---|---|
| వాళ్ళతో... | ఉదయ్: | ఏయ్.. ఈయన సినిమాలు యిక్కడ కూడా చూస్తారా... |

వాళ్ళు సీరియస్‌గా చూశారు...

| | | |
|---|---|---|
| రియాక్టయ్యి... | ఉదయ్ | cool..cool..theatre ఎక్కడ? |

సంధ్య దగ్గరికొచ్చి...

| | | |
|---|---|---|
| excitedగా... | ఉదయ్: | అన్నవరం సినిమా చూద్దామా... |
| exaggeratedగా.. | | నేడే విడుదల |

సంధ్య excite అయ్యి...

సంధ్య: అవునా...
మరి tickets దొరుకుతాయా?

ఉదయ్: ఇదేమన్నా ఆంధ్రానా దొరక్కపోవడానికి..
easyగా దొరుకుతాయి పద...

-cut to-

Sc.77 Theatre, Kolkata Ext/Day

Theatreలో full crowd...
tickets కోసం కొట్టుకుంటున్నారు
చూసి ఉదయ్ షాకయ్యాడు...
సంధ్య అతనికి ఒక look యిచ్చి

సంధ్య ఇంక వెళ్దామా...

ఉదయ్ థియేటర్‌కొచ్చి సినిమా చూడకుండా
return అయిన చరిత్రే లేదు మనకి...
యిక్కడే వుండు..యిప్పుడే వస్తా..

ఉదయ్ జనం దగ్గరికెళ్ళాడు...
ఒకడు నల్లగా లావుగా షర్ట్ లేకుండా
చెమటతో కర్ర పట్టుకుని వున్నాడు..
ఉదయ్ వాడి దగ్గరికెళ్ళి చెమట వాసన
భరించలేక ముక్కు మూసుకుని..

వాడితో.. ఉదయ్ excuse me...can i meet the manager..?

అతను (బెంగాలీలో) అరె చల్ చల్...క్యా మే చల్..

అని కర్ర చూపిస్తే...
ఉదయ్ చేసేదిలేక జనం మధ్యలోకి వెళ్ళాడు..
సంధ్య పక్కనున్న చెరుకురసం బండిలో
చెరుకు rollers మధ్యకి వెళ్ళింది..

జనం ఒకళ్ళనొకళ్ళు తోసుకుంటాన్నారు..
ఉదయ్ జనంలో నలిగిపోతున్నాడు...
Rollers మధ్య చెరుకు squeeze అయ్యి రసం
కారుతోంది.. intercuts..

బండివాడు చెరుకు పిప్పిని తీసి
చెత్త బుట్టలో పడేశాడు...
జనంలో ఒకడు ఉదయ్‌ని తోశాడు...
ఉదయ్ నల్లోడి మీద పడి..
150 framesలో బాగా చెమటతోవున్న
వాడి bodyకి రాసుకుంటూ కిందికి జారాడు...
సంధ్య ఉదయ్ కోసం చూస్తోంది...
కొంతసేపటికి ఉదయ్ చెదిరిపోయిన జుట్టుతో..
నలిగిపోయిన బట్టలతో బయటికొచ్చాడు..
సంధ్య అతని వైపు curiousగా చూస్తోంది..
చిన్న buildup...
ఉదయ్ సంధ్య వైపు చూసి చిన్నగా నవ్వి..
high speedలో జుట్టు సర్దుకుంటూ..
tickets చూపిస్తూ సంధ్య దగ్గరికొచ్చాడు...
సంధ్య మొహం వెలిగిపోయింది..
ఆమె దగ్గరికొచ్చి చేతిలో tickets పెట్టాడు..
సంధ్య ఎగిరి గంతేసింది..

-cut to-

Sc.77A Theatre, Kolkata Int-Day

Theatre లోపల..
జనం గోల చేస్తున్నారు..
ఉదయ్, సంధ్య కూర్చున్నారు..
సినిమా మొదలయ్యింది...
సంధ్య చాలా excitedగా వుంది...
ఉదయ్ ఆమెని చూసి happyగా feel అయ్యాడు
సినిమాలో పవన్ కళ్యాణ్ entry...
జనం whistles వేస్తూ..papers విసిరేస్తూ అరుస్తున్నారు..
సంధ్య కూడా whistle వేయాలని try చేసింది కానీ
రాలేదు...disappoint అయింది..
అది చూసి ఉదయ్ ఆమెకి వేలు ఎలా పెట్టాలో
చూపించాడు..
సంధ్య అతను చెప్పినట్టు చేసింది..
ఉదయ్ నోట్లో వేలు పెట్టాడు..
సంధ్య కూడా నోట్లో వేలు పెట్టింది..
ఉదయ్ గట్టిగా ఊదాడు..కానీ whistle సౌండ్ రాలేదు..
సంధ్య ఊదింది...పెద్దగా whistle sound వచ్చింది...
ఉదయ్‌ని చూసి నవ్వింది..
papers వచ్చి వీళ్ళ మీద పడుతున్నాయి..
సంధ్య enjoy చేస్తూ...కింద పడ్డ పేపర్స్ తీసి విసిరింది..
జనం డాన్స్ చేస్తున్నారు...
సంధ్య కూడా డాన్స్ చేస్తోంది..
ఉదయ్ ఆమెని చూసి నవ్వుకున్నాడు..

-Dissolve-

Sc.78 Howrah Bridge, Kolkata Ext/Eve

Howrah Bridge మీద...
ఉదయ్, సంధ్య టాంగాలో వెళ్తున్నారు..
సంధ్య చాలా happyగా వుంది...

-cut to-

Sc.79 Railway Station, Kolkata Ext/Eve

ఉదయ్ స్టేషన్‌లోంచి..
సంధ్య దగ్గరికొచ్చాడు..

ఉదయ్: train రేపు morning sixకి..

సంధ్య: దాని సంగతి తర్వాత చూద్దాం గానీ
ముందు ఆకలి సంగతి చూడు

-cut to-

Sc.80, ('A & 'B)    Foodstalls, Kolkata    Ext/Night

Footpath మీద ఓపెన్ చేస్తే..
అన్నీ చాట్ బండార్సే వున్నాయి..
ఉదయ్ trayలో chat items తెచ్చాడు..

సంధ్యకిస్తుంటే...

సంధ్య: ఏంటిది?

ఉదయ్: vada pav, bhelpuri, sevpuri,
dahipuri...యిక్కడ యివి తప్ప ఏం దొరకవు

సంధ్య: all the best...
నువ్వు కానీయ్...

ఉదయ్: మరి నువ్వు..?

సంధ్య: నాకు అన్నం, కూర, చారు, పచ్చడి
వుంటేనే భోజనం

ఉదయ్: అయితే తినకు...
ఉపవాసం నీకు అలవాటేగా..

సంధ్య అలిగింది..
ఉదయ్ తినబోతూ ఆగి..
సంధ్యని చూసి..
tray పక్కన పెట్టి లేచి బండ్ల
దగ్గరికెళ్ళాడు..
ఉదయ్ ఏం చేస్తున్నాడా అని సంధ్య
ఆసక్తిగా చూస్తోంది..

ఉదయ్ chinese fast food బండి
దగ్గరికెళ్ళాడు..
fried rice కోసం వున్న rice, tomato soup
యిమ్మని బండివాడిని అడిగాడు..
వాడు ఆశ్చర్యంగా చూస్తూ ఒక
plateలో rice, ఒక bowlలో soup యిచ్చాడు..
vada pav బండి దగ్గరికెళ్ళి కొన్ని వడలు
తీసుకుని అందులోంచి ఆలుగడ్డ కూర తీశాడు...
dahipuri బండి దగ్గరికెళ్ళి పెరుగు తీసుకున్నాడు..
మిర్చి cut చేశాడు, onions కట్ చేశాడు...
పెరుగు పచ్చడి తయారు చేశాడు..
సంధ్య దగ్గరికొచ్చి plate యిస్తూ..

| | | |
|---|---|---|
| | ఉదయ్: | meals ready... |

సంధ్య ఆశ్చర్యపోయింది..

| | | |
|---|---|---|
| plate తీసుకుంటూ.. | సంధ్య | భలే set చేశావే... |

అని ఇద్దరు తింటున్నారు...
సంధ్య తినేసి...లేచి వెళ్ళి..
చేతులు కడుక్కుంటోంది...

ఉదయ్ ఫోన్ రింగైంది...
చూసి..answer చేస్తూ...

| | | |
|---|---|---|
| | ఉదయ్: | ఆ...మావయ్యా... |
| అవతల ఫోన్లో... | మావయ్య: | ఎలా వున్నార్రా? |
| | ఉదయ్: | అంతా happy మావయ్యా... |

మావయ్య: very good...just casualగా చేశానంతే.. వుంటాను..

ఉదయ్: bye మావయ్యా...

అని ఫోన్ కట్ చేశాడు...
సంధ్య ఉదయ్ దగ్గరికొచ్చింది...

సంధ్య: పొద్దున దాకా ఎయిర్ ఫోర్సేనా...

ఉదయ్: అంటే...

సంధ్య: గాలి తిరుగుడు..

ఉదయ్: ఓ...

అని అర్ధమయినట్టు రియాక్టయ్యాడు..
Bell sound వినిపించింది..
ఇద్దరు తిరిగి చూస్తే clock tower కనిపించింది..

-cut to-

Sc.81 Clock Tower Ext/Night

ఉదయ్, సంధ్య railway station
పక్కనే వున్న clock tower దగ్గరికొచ్చారు...
అక్కడ security guard వున్నాడు..
వాడి కంటబడకుండా దాక్కుని
ఇద్దరు tower ఎక్కారు..
tower పైనుంచి city మొత్తం చూసి
సంధ్య thrill అయింది..

చేతులు కట్టేసుకుని... సంధ్య: చలేస్తోంది...

అని వణుకుతోంది..

ఉదయ్: అమ్మాయిలు వర్షంలో తడుస్తారు కానీ..
చలికి తట్టుకోలేరు.. ఎందుకంటే తక్కువ
తింటారు కాబట్టి.....

సంధ్య అర్థం కాక చూసింది

ya..you know..చలేసినప్పుడు
bodyలో heat produce అవ్వాలి..
దానికి food stock వుండాలి..
food burn అయ్యి heatగా మారి

సంధ్య ఎక్కువగా వణుకుతోంది

ఏంటి.. చలెక్కువగా వుందా..
యిదిగో jacket..

అని తన jacket యిస్తూ

you know..indian moviesలో ఒక్కసారైనా
hero heroineకి తన jacket యిస్తాడు..
ఎందుకంటే..

సంధ్య: heroine jacket hero వేసుకుంటే బావుండదు కాబట్టి...

ఉదయ్ నవ్వుతూ..
చలికి వణుకుతున్నాడు

సంధ్య: చలా..?

ఉదయ్: not really...

సంధ్య: మరెందుకు వణుకుతున్నావు?

ఉదయ్: నేనా..వణకడమా..you know...
minus tenలో కూడా without shirt
ice cream తింటా.. చన్నీళ్ళ స్నానం చేస్తా

అని యింకా ఎక్కువగా వణికాడు..

సంధ్య: నాకేంటో నువ్వు చలికి వణుకుతున్నట్టు వుంది..

ఉదయ్: మరలా చూస్తూ నిలబడ్డావేంటి..jacket యివ్వు

సంధ్య jacket యిచ్చింది..
ఉదయ్ jacket వేసుకుని..

చున్నీ.. చున్నీ..

సంధ్య చున్నీ కూడా యిచ్చింది..
అది కప్పుకుని..

అబ్బో చలి.. ఎలా తట్టుకుంటున్నావు..

అనగానే సంధ్య పెద్దగా నవ్వుతోంది

-Dissolve-

Sc.81A Clock Tower Ext/Mor

Dissolveలో day అయింది..

ఉదయ్, సంధ్య పడుకునివున్నారు..
Announcement వినిపిస్తోంది...
ఇద్దరు లేచి పరిగెత్తారు..

-cut to-

Sc.81B Railway Station, Kolkata Ext/Mor

ఉదయ్, సంధ్య పరిగెత్తుతూ...
Railway reservation
counter దగ్గర ఒక second ఆగి..
ఇద్దరు చూసుకుని..
light తీసుకుందాం అని రియాక్షన్స్ యిచ్చారు...
పరిగెత్తారు...
platform మీదున్న train ఎక్కారు...

-cut to-

Sc.82 Running Train Int/Day

Train move అవుతోంది..
ఉదయ్, సంధ్య train లోపల నడుస్తూ
seats కోసం చూస్తున్నారు.. atmosphereలో
జనం బెంగాలీ, హిందీ మాటలు వినబడుతున్నాయి..

| | | |
|---|---|---|
| ఇద్దరు నడుస్తూ.. | ఉదయ్: | ship లో అన్నావుగా..<br>భూమ్మీద మనిద్దరమే వున్నట్టనిపిస్తోంది అని.. |
| | సంధ్య: | ఆ feeling ఎప్పటికీ మర్చిపోలేను.. |
| చుట్టూ జనాన్ని చూపిస్తూ.. | ఉదయ్: | మరి ఇప్పుడు కూడా అదే feeling వుందా.. |

సంధ్య రియాక్షన్..

| | | |
|---|---|---|
| (ముసలాయ) | ఓ.బి.: | అది.. చెప్పానా...ఈ ముక్క పడిందంటే<br>ఆట కొట్టేసినట్టే |

అని వినిపించి ఉదయ్, సంధ్య ఆగి
చూసుకుని వెనక్కి తిరిగి వెళ్ళారు..
అక్కడ ఒక old couple వున్నారు....
ముసలాయన తన ఎదురుగా వున్న
ఇద్దరు passengersతో పేకాట ఆడుతున్నాడు..

| | | |
|---|---|---|
| ముసలాయనతో.. | ఉదయ్: | hello తాతగారు...మేము తెలుగువాళ్ళం |

ముసలాయనతో ఆడుతున్న ఇద్దరు
ఉదయ్ వైపు తిరిగి..

| | | |
|---|---|---|
| | వాళ్ళు: | మేమూ తెలుగే... |

| | | |
|---|---|---|
| | ఉదయ్: | అవునా... |
| సంధ్యతో.. | | కూర్చో..కూర్చో.. |
| ఉదయ్ ఇద్దరు మగవాళ్ళ పక్కన కూర్చున్నాడు<br>సంధ్య బామ్మ పక్కన కూర్చుంది.. | | |
| ముసలాయనతో... | బామ్మ: | ఏవండీ.. మందులేసుకోండి |
| | ముసలాయ: | ఏంటే.. ఆడుతున్నాను కనబడటం లేదా |

| | | |
|---|---|---|
| భయంతో... | బామ్మ: | గుర్తుచేయమన్నారు.. |
| | ముసలాయ: | ఇప్పుడు నోరుమూయమన్నానా... మూసుకో.. |
| బామ్మ silentగా పవిట కప్పుకుని కూర్చుంది | | |
| | ఉదయ్: | అబ్బా..ఏం controlలో పెట్టారు సార్... ఆవిడకి మీరంటే ఎంత గౌరవమో.. |
| | ముసలాయ: | గౌరవమా..? భయం..దడ..వణుకు.. |
| బామ్మతో.. | | ఏయ్.. నా చెప్పులు సరిగ్గా వెయ్యి |
| బామ్మ చెప్పులేసింది.. | | |
| | | తుడువ్... |
| బామ్మ తుడిచింది | | |
| | | మందులేసుకోవటం గుర్తుచేయమన్నా కదా.. |
| | బామ్మ: | అది.. |
| | సంధ్య: | ఇందాక గుర్తు చేశారు కదా... |
| | ముసలాయ: | ఏవిటీ నీ సపోర్ట్..మహిళా సంఘాలా... నాతో పెట్టుకోకండి.. show... |
| అని cards పెట్టాడు... | | |
| | ఉదయ్: | నేను join అవ్వొచ్చా..? |
| | ముసలాయ: | రెండొందలు bank.. |

ఉదయ్: cool...

అని బామ్మతో.. బామ్మా... మీరిటొస్తారా..

ముసలాయ: కుదర్దు.. అదెప్పుడూ నా పక్కనే వుండాలి

ఉదయ్: ఓ...

అని...
ఉదయ్ join అయ్యాడు...
ఆట మొదలుపెట్టారు...

పక్కనున్న బామ్మతో... సంధ్య: మీ పేరేంటి బామ్మ?

బామ్మ: రాజమ్మ

సంధ్య: మీ ఆయన పేరు?

సిగ్గుపడుతూ... బామ్మ: అది... అది.... భర్త పేరు ఎలా చెప్పనమ్మా.. నా వల్ల కాదు

ముసలాయ: ఏంటే అలా మెలికలు తిరిగిపోతున్నావ్..

సంధ్యతో... ఏం పాపా...నా పేరడిగావా?

సంధ్య తలూపింది...

హ..హ...హా.... అదంతే.. నా పేరు చెప్పదు

సంధ్య నవ్వింది

| | | |
|---|---|---|
| ఉదయ్‌ని చూపిస్తూ సంధ్యతో... | బామ్మ: | ఏంటి...కొత్త జంటా? |
| | సంధ్య: | ఇంకా టైముంది<br>నా పేరు సంధ్య.. వాడి పేరు ఉదయ్... |
| ఆశ్చర్యంగా... | బామ్మ: | కాబోయే మొగుణ్ణి పేరు పెట్టి పిలుస్తున్నావేంటి |
| | ముసలాయ: | ఏంటా గుసగుసలు... |
| | బామ్మ: | ఏం లేదు...ఏం లేదు... |
| | ముసలాయ: | ఎక్కడిదాకంట ప్రయాణం? |
| ఆడుతూ... | ఉదయ్: | కాశీకి... |
| | బామ్మ: | అప్పుడే కాశీనా...! |
| అని సంధ్య వైపు తిరిగింది | | |
| ఉదయ్‌ని చూపిస్తూ...<br>బామ్మని imitate చేస్తూ | సంధ్య: | కాశీ చూపించమన్నానూ...<br>ఓడెక్కించాడూ.. జట్కా ఎక్కించాడూ..<br>యిప్పుడు రైలెక్కించాడూ.. |
| సంధ్య చెప్తుంటే బామ్మ రియాక్షన్... | | కాశీ చేరేలోపల బస్సూ..స్కూటరూ..కారూ..<br>ఎడ్లబండి.. యీలా.. ఏది కోరితే అది ఎక్కించి<br>తీసుకెళ్ళమన్నానూ.. |
| అని ఉదయ్‌తో... | | అంతేనా... |

ఉదయ్: అంతే అంతే...

ముసలాయ: show...

అని cards పెట్టాడు..

సంధ్యతో... ఉదయ్ అబ్బా...కొంచెంలో miss...
ఒక్క joker పడుంటే...

సంధ్య నువ్వున్నావుగా పెద్ద jokerవి...

అంటూ ఉదయ్‌ని చిన్నగా pat చేసింది..
ఇద్దరు నవ్వుతుంటే...
బామ్మకి charge చేశాం...
ఇద్దరినీ చిన్న feelతో observe చేసింది...

-cut to-

Sc. 83 Railway Station & Train E-I/Day

Train stationలో ఆగింది...

ఒకడు: ice cream...ice cream..

అంటూ ice cream అమ్ముతూ వెళ్తున్నాడు..
ఉదయ్ కార్డ్స్ పంచుతున్నాడు...

ఉదయ్‌తో.. సంధ్య: ఓయ్... ice cream కావాలి

ఉదయ్: వద్దు.. డబ్బాలోది healthకి మంచిది కాదు

సంధ్య: నాకు కా..వా..లి...

ఉదయ్: వద్దన్నానా...నన్ను game ఆడనివ్వు..

బామ్మ: వాడి మాట వదిలేయవే పిల్లా..
నీకు నేను తెచ్చిపెడతా...

బామ్మ కిందికి దిగింది..

ఉదయ్‌తో కోపంగా... సంధ్య: చూడు.. బామ్మ దిగింది.. సిగ్గులేదు..
కోరింది తీరుస్తానని గొప్పగా చెప్పావు..హు..

అని విసురుగా దిగింది సంధ్య

సంధ్య దిగి చూస్తే..
బామ్మ ice cream బండి వైపు కాకుండా
వేరే వైపు వెళ్తోంది..
సంధ్య పరిగెత్తుకెళ్లి ఆపింది..

సంధ్య: బామ్మా.. ice cream అటుంటే..
యిటెళ్తున్నావేంటి..

బామ్మ: నేను వెళ్ళిపోతున్నా... నా వల్ల కాదు...

సంధ్య: ఏ... ఏమైంది...?

బామ్మ: మా ఆయనున్నాడే...
ఆకారపుష్టి..నైవేద్య నష్టి..
పెళ్ళయిన తర్వాత వెళ్తామే...ఏంటది..?

సంధ్య: honeymoon..

బామ్మ: అది డెభ్భయి ఏళ్ళ తర్వాత.. యిప్పుడెళ్తున్నాం..
మనవళ్ళకి పెళ్ళయిన తర్వాత.. అది కూడా
కాశీకి...ఆయనతో యింక నావల్ల కాదు..
నేవెళ్ళిపోతున్నా...

అని బామ్మ వెళ్ళిపోతుంటే...
సంధ్య tension పడి వెనక్కొచ్చి..
ఉదయ్‌తో...

సంధ్య: ఓయ్.. ఒకసారి బయిటికి రా...

ఉదయ్ వచ్చాడు...

బామ్మ ఎక్కడికో వెళ్ళిపోతోంది

ఉదయ్ చూస్తే బామ్మ లేదు....

వెతుకూతూ..

ఉదయ్: ఎక్కడికెళ్ళింది...

సంధ్య: ఏమో...

Train horn మోగింది...

ఉదయ్: నువ్వెక్కు...నేను చూస్తా

సంధ్య: అయ్యో..బామ్మ కనిపించకపోతే తాతయ్య tension పడిపోతాడు...

అంటూ సంధ్య train ఎక్కకుండా
బామ్మ కోసం చూస్తోంది...
train move అవుతోంది...
ఉదయ్ వెతుకుతూ వెతుకుతూ చూస్తే
train పైన.. బామ్మ కొంతమంది
సాధువులతో కనిపించింది...
చీర పైన కాషాయం వేసుకుని గంజాయి
తాగుతోంది

ఉదయ్: అదిగో బామ్మ...

అంటూ ఉదయ్ train ఎక్కి..
సంధ్యని కూడా ఎక్కించాడు..

-cut to-

Sc. 84 Running Train Int/Day

Train వెళ్తోంది...
పైకి చూస్తూ...

ఉదయ్: బామ్మగారూ...కిందికి దిగండి...

బామ్మ: నేను రాను...

అని పరిగెత్తింది..

రియాక్టయ్యి ఉదయ్ కూడా train
పైకి ఎక్కాడు...

బామ్మ train పైన పరిగెడుతోంది...
ఉదయ్ ఆమెని పట్టుకోపడానికి try
చేస్తున్నాడు..

సంధ్య compartmentలో పరిగెడుతూ
door నుంచి బయటికి చూస్తోంది...
అలా వెళ్తుంటే...వున్నట్టుండి
ఒక door లోంచి బామ్మ లోపలికి
దూకింది..
సంధ్య ఉలిక్కిపడింది...
బామ్మ వెనకే ఉదయ్ కూడా లోపలికి
దూకాడు..

| | | |
|---|---|---|
| బామ్మని పట్టుకుని... | ఉదయ్: | అక్కడ మీ ఆయన tension పడుతున్నాడు... |
| | బామ్మ: | నేనిక్కడ సంతోషపడుతున్నాను... |
| ఆవిడ చెయ్యి పట్టుకుని.. | ఉదయ్: | రండి వెళ్దాం... |
| అని విడిపించుకుని... | బామ్మ: | ఏయ్.. నా చెయ్యి వదులు...<br><br>1962లో ఒకడు నా చెయ్యి పట్టుకున్నాడు.. కొట్టాను |
| | ఉదయ్: | ఎవరాయన? |
| | బామ్మ: | మా డాక్టర్...నాడీ చూస్తానన్నాడు..చూడు అన్నా..చెయ్యేశాడు..చూస్తానని చెయ్యేస్తావా అని చీరేశా... |
| | ఉదయ్: | shit... |
| | బామ్మ: | అవును..వాడి shirt పట్టుకునే కొట్టా.. లింగయ్య చౌదరి నా కొంప ముంచాడు కానీ లేకపోతే నేను happyగా వుండేదాన్ని.. |
| | ఉదయ్: | ఆయనెవరు? |
| | బామ్మ: | waste fellow...ఈ trainలోనే వున్నాడు.. చూపిస్తా పద |

ఇద్దరూ move అయ్యారు...

బామ్మ: లింగయ్య చౌదరి..రేయ్ లింగయ్యా...
రేయ్ లింగం...

అంటూ అరుస్తూ..
పడుకున్న వాళ్ళని లేపుతోంది..

ఉదయ్ బామ్మని పట్టుకోవడానికి
try చేస్తున్నాడు..
సంధ్య కూడా జనాల్ని తప్పించుకుంటూ
నడుస్తోంది...

బామ్మ చుడువా అమ్మేవాడి బుట్టని
లాక్కుంది..
నెత్తి మీద పెట్టుకుని కిందున్న
గన్నీ బ్యాగ్ మీదికెక్కి dance చేసింది..
ఎవరో పట్టుకోబోయారు..
వాడి నెత్తిన చుడువా పోసింది..
కళ్ళలో కారం పడి వాడు పెద్దగా అరిచాడు..
బామ్మ పరిగెత్తింది

కట్ చేస్తే..

ఒక compartmentలో..
ఒక rich బిహారీ..చాలా లావుగా..
పెద్ద మీసాలతో వున్నాడు..
అతని పక్కన చేతుల్లో gunsతో
ఇద్దరు gunmen వున్నారు...

| | | |
|---|---|---|
| ఎదురుగా వున్న వాడితో... | బిహారీ: | ఫిర్ కా... హమ్రీ లహూ దౌడీ...<br>హమ్నే అచానక్ ఉన్ పర్ షేర్‌కీ తరహ్<br>కూద్ పడే... |

టక్కున బామ్మ అతని మీదికి దూకింది..
బిహారీ భయంతో అరిచాడు..
Gunmen కిందపడ్డారు..
వాళ్ళు సర్దుకుని తేరుకునేలోపు...
బామ్మ ఒకడి దగ్గర gun లాక్కుంది..
పెద్దగా నవ్వుతూ..gun అటు యిటు
తిప్పుతోంది..
అందరిలో tension...

| | | |
|---|---|---|
| భయంతో.. | ఒకడు: | ఏ బుడియా బందూక్ చల్ జాయేగీ..<br>అయిసా నహీ... |
| | బామ్మ: | అయిసా...కైసా...అయిసా.. |

అంటూ పైకి fire చేసింది
fan కింద పడింది..
అందరూ బెదిరిపోయారు..

బామ్మ gunతో పరిగెత్తుకుంటూ
ముసలాయన వున్న compartmentలోకి
వచ్చింది..
పేకాడుతున్న ముసలాయన్ని చూసి..

ఆవేశంగా gun పెట్టి..

బామ్మ: రేయ్..లింగయ్య చౌదరీ...

అనగానే ముసలాయన షాకయ్యి
లేచాడు..

ఉదయ్: లింగయ్య చౌదరంటే మీరా..!

ముసలాయ: నీ డౌట్లు తర్వాత.. వుండవయ్యా బాబూ..

బామ్మ gun పెట్టింది..
ముసలాయన తప్పించుకుంటున్నాడు..
బామ్మ ముసలాయన్ని పట్టుకుని
gun పెట్టి..

బామ్మ: ఏంట్రా..పాలగ్లాసులో పాలు వేడిగా
లేవని కొడతావా..

మూసలాయ: ఎప్పుడు?

బామ్మ: 1963..జూన్ 17..మన శోభనం రాత్రి

ముసలాయ: అప్పుడా..

| | | |
|---|---|---|
| | బొమ్మ: | సారీ చెప్పు |
| | ముసలాయ: | ఇప్పుడా.. |
| gun ముందుకి పెట్టి.. | బొమ్మ: | చెప్పురా... |
| | ముసలాయ: | సారీ..సారీ... |
| | బొమ్మ: | ఏంట్రా..పక్కింటి గిరిజ లక్షణంగా వుంటుందా..<br>దాన్ని చూసి నేను నేర్చుకోవాలా..ఏంట్రా<br>నేర్చుకునేది.. |
| | ముసలాయ: | అంటే గిరిజ కాస్త పద్ధతిగా... |
| | బొమ్మ: | నాకు పద్ధతి లేదా.... |
| అని gunతో గుచ్చింది.. | | |
| | ముసలాయ: | అబ్బా... సారీ...సారీ.. నన్ను వదిలెయ్యవే.. |
| | బొమ్మ: | నిజంగానే నిన్ను వదిలేస్తున్నా...<br>నీకు నాకు divorce...<br>నేను enjoy చెయ్యాలి..bye.. |
| అని పరిగెత్తి bathroomలోకి వెళ్ళి<br>door వేసుకుంది.. | | |
| ముసలాయనతో... | ఉదయ్: | ఇదంతా గంజాయి effect...<br>అది దిగే దాకా యింతే |

Bathroom ముందు జనం gather అయ్యారు..
కొంచెంసేపటికి door తెరుచుకుంది..
అందరు alert అయ్యారు..
సిగ్గుపడుతూ decent గా బయటికొచ్చింది
బామ్మ..
అందరు అదోలా చూస్తుంటే..
gun, కాషాయం పక్కన పెట్టేసి
ముసలాయన దగ్గరికొచ్చింది..

భయంతో... ముసలాయ: నా పేరేంటమ్మా..

బామ్మ: అయ్యో.. మీ పేరా..నేను చెప్పలేనండి..

ముసలాయ: హమ్మయ్య..యిది normal అయింది..
పదండయ్యా పదండి..

అందరు వెళ్ళిపోయారు..
ఉదయ్, ముసలాయన కూడా out అయ్యారు..

బామ్మతో... సంధ్య: బామ్మా..మీరేం చేశారో గుర్తు లేదా?

బామ్మ: fullగా గుర్తుంది..ఆ లింగయ్య చౌదరి
ఫీలవుతాడని cover చేశా...

సంధ్య: train పైకి ఎక్కేశావ్.. భయం వేయలేదా..

బామ్మ: అలా భయపడుతూనే యిన్నేళ్ళు యింట్లోనే
గడిపేశాను..నీ మాటలు విన్నాక జీవితంలో
ఏం కోల్పోయానో తెలుసుకున్నా..
యిప్పుడు హాయిగా వుంది..
డెభ్భయి ఏళ్ళుగా అనాల్సినవన్నీ అనేశా...
చేయలేని అల్లరంతా చేసేశా...
నువ్వు చాలా అదృష్టవంతురాలివి..
ఈ వయసులోనే నీకు అన్నీ చేసేవాడు,
చూపించేవాడు దొరికాడు..
నేనే..తర్వాత చూద్దాం..అని మొత్తం waste
చేసుకున్నా..

సంధ్యకి ముద్దు పెట్టి..

సంతోషంగా వుండు

అని బామ్మ వెళ్ళిపోయింది..

సంధ్య, ఉదయ్ రియాక్షన్...

-cut to-

Sc. 85 Mountains Area, Bihar Ext/Day

కదులుతున్న train కిటికీలోంచి
బయటికి చూసి..

ఒకడు: హమ్‌రా గావ్ ఆగయా..చైన్ ఖీంచో..

ఎవరో chain లాగారు..
Train mountains areaలో ఆగింది..
సంధ్య door దగ్గర నిలబడి
mountainsని చూస్తోంది..

ఉదయ్: బీహార్‌లో యింతే...ఎవరింటి దగ్గర వాళ్ళు chain లాగి దిగేస్తారు..

సంధ్య ఉదయ్ వైపు తిరిగి excitedగా..

సంధ్య: train ఎక్కుతా...

ఉదయ్: ఇప్పుడు ట్రైనే కదా ఎక్కావ్..

సంధ్య: అది కాదు, roof మీదకి

ఉదయ్: పిచ్చా...

సంధ్య: బామ్మెక్కిందిగా..

ఉదయ్: అది వేరే...

సంధ్య: నన్ను తీస్కెళ్తావా లేదా..

ఉదయ్ రియాక్షన్..
కొంతమంది ఒక gunny bagని train
లోంచి లాగి కింద రాళ్ళ మీద పడేశారు..
కట్ చేస్తే..

| | | |
|---|---|---|
| ఇద్దరు train పైనున్నారు.. | | |
| చుట్టూ చూసింది... | | |
| ఉదయ్‌ని చూస్తూ.. | | |
| imitate చేస్తూ | సంధ్య: | amazing.. |
| అనగానే echoలో వచ్చింది.. | | |
| ఉదయ్ నవ్వాడు.. | | |
| సంధ్య excitedగా పరిగెడుతోంది.. | | |
| వెనకే వస్తూ.. | ఉదయ్: | ఓయ్... |
| అనగానే echoలో వచ్చింది.. | | |
| సంధ్య ఆగి వెనక్కి తిరిగి..నవ్వి.. | సంధ్య: | ఓయ్... |
| | ఉదయ్: | ఓయ్... |
| | సంధ్య: | ఓయ్... |
| Echoలో వస్తుంటే ఇద్దరు నవ్వుతున్నారు.. | | |
| | ఉదయ్: | tissue papers యివ్వు |
| సంధ్యకి గుర్తొచ్చి నవ్వింది.. | | |
| ఉదయ్‌లా act చేస్తూ.. | సంధ్య: | hi..i'm uday...నా పేరు ఉదయ్.... |
| | | విన్నారా...మా చెల్లి పెళ్ళి... |
| అని ఆగి.. | | పేరేంటన్నావ్...? |
| ఉదయ్ గుర్తులేదని తలూపాడు | | |
| | సంధ్య: | మీ పేరు..చీకటి..రాత్రి..నక్షత్రం.... |
| | | ఓకే...చందమామ....fine... వెన్నెల... |

| | | |
|---|---|---|
| | ఉదయ్: | సంధ్య.. |
| | సంధ్య: | sandy అని పిలవచ్చా...? |
| | ఉదయ్: | no... సంధ్య జగర్లపూడి |
| ఇద్దరు నవ్వుకున్నారు..<br>Train చిన్న jerk యిచ్చింది | | |
| కిందినుంచి... | | |
| | పోలీస్: | హలో....ఉత్‌రో...నీచే ఆవో.. |
| ఇద్దరు దిగారు..<br>పోలీస్ దగ్గర ఉదయ్, సంధ్య<br>bags, guitar వున్నాయి... | | |
| ఇద్దరితో... | పోలీస్: | ఊపర్ క్యా కర్ రహే హో.. |
| | ఉదయ్: | sir...ఊపర్ యే లడ్‌కీ... |
| | పోలీస్: | no explanation...police station చలో.. |
| ఉదయ్, సంధ్య రియాక్షన్స్... | | |
| ఉదయ్ పైకి చూస్తూ.. | ఉదయ్: | రేయ్...సురేష్..కార్తీక్...పోలీసోళ్ళురా...<br>కిందికొచ్చేయండి.. |

పెద్దగా విజిల్ వేసి...

పోలీస్: అవుర్ కౌన్ హై ఊపర్...

అని పైకి చూస్తూ..
లాఠీతో కొడుతూ..

నీచే ఉత్‌రో...నీచే ఉత్‌రో...

అంటూ విజిల్ వేస్తూ...
యిటు చూస్తే...
ఉదయ్, సంధ్య లేరు...

కట్ చేస్తే...

ఉదయ్, సంధ్య పరిగెడుతున్నారు..

పోలీస్ రియాక్షన్...

-cut to-

Sc. 86 Bihar Roads Ext/Day

నడుస్తూ ఒక pocket calender
తీసి చూస్తూ...

సంధ్య: సప్తమి.. రాహువు..
నీది ఆశ్లేష కదా..

ఉదయ్: ఏముంది..రోజంతా యిలా ఎయిర్‌ఫోర్సని
రాసుందా?

సంధ్య: గండం బాబూ...గండం..
చాలా unlucky...

ఉదయ్: ఏంటి.. పోతానా...?

సంధ్య: రేపు eveningకి seven days అయిపోతాయి..
నువ్వు నేను పోతాం...
ఈ లోపు కాశీ ఎలా చేరుకుంటాం...

ఉదయ్: definiteగా reach అవుతాం
మనం వున్నది dhanbadలో..
యిక్కడినుంచి కాశీకి 150 కిలోమీటర్స్...
by road four hoursలో easyగా
వెళ్ళిపోవచ్చు..పద..

ఇద్దరు రోడ్డు పైకొచ్చారు..
అటువైపు వచ్చే vehiclesని రకరకాలుగా
lift అడుగుతున్నారు...

ఒక group of people గుడికెళ్తున్నారు...
ఉదయ్ వాళ్ళలో ఒకడిని పిలిచాడు..
వాడు ఆగాడు..

| | | |
|---|---|---|
| వాడితో.. | ఉదయ్: | భాయ్ సాబ్...bus కిదర్ రుక్తా? |
| | ఒకడు: | కహీ భీ రుక్తా..ఉధర్ భీ రుక్తా..<br>ఇధర్ భీ రుక్తా..వహా భీ రుక్తా..<br>వహా భీ రుక్తా.. |

అని వెళ్ళిపోయాడు

| | | |
|---|---|---|
| | ఉదయ్: | అందుకే ఇక్కడ bus stand కట్టలేదు |

సంధ్య ladiesతో మాట్లాడి...
ఉదయ్ దగ్గరికొచ్చి..

| | | |
|---|---|---|
| | సంధ్య: | ఈ గుడి చాలా powerful అంట<br>మన గండం గడవాలంటే గుడికెళ్ళాలి..<br>పద వెళ్దాం |
| | ఉదయ్: | అక్కడికెళ్తేనే గండం...యివన్నీ పెట్టుకుంటే<br>రేపు eveningకి కచ్చితంగా reach<br>అవ్వలేం..వద్దు.. |
| Disappointmentతో.. | సంధ్య: | ఏ కోరికా తీర్చట్లేదు నువ్వు...waste.. |

అని కూర్చుండిపోయింది
ఉదయ్ నవ్వుకుని...
సంధ్య పక్కన cigaretter packet పెట్టి
పక్కకెళ్ళాడు..
సంధ్యకి cigarette packet కనిపించి
excite అయింది..

| | | |
|---|---|---|
| ఉదయ్‌తో.. | సంధ్య: | ఆహా... foreign cigarette..<br>నాకేనా... |

చిన్నగా నవ్వుతూ

ఉదయ్: అవును..

సంధ్య: అగ్గిపెట్టె యివ్వు...

ఉదయ్ సంధ్య దగ్గరికి lighter
ఇవ్వడానికి వస్తున్నాడు..

cigarette packet చూస్తూ..

సంధ్య: cigarette smoking can cause cancer...

ఉదయ్ lighter యివ్వబోతూ
ఒక second ఆగాడు..
అతని రియాక్షన్...

సంధ్య: ఈ సిగరెట్లు నీకు నాకు వద్దులే...

అని ఉదయ్ దగ్గర lighter తీసుకుని
cigarette packet తో పాటు దూరంగా
పారేసింది...
ఉదయ్ రియాక్షన్...
ఒక second pause యిచ్చి...

ఉదయ్: గుడి యిటే కదా...

సంధ్య రియాక్షన్...
bags తీసుకున్నారు...
backgroundలో song మొదలయ్యింది...

-cut to-

Sc. 87 Temple, Bihar Ext/Day

Backgroundలో song...
సంధ్య గుడి ముందు చెప్పులు వదిలింది
ఉదయ్ కూడా shoes వదిలాడు..

ఉదయ్, సంధ్య కోనేరులో మునకలేశారు..
వేరే బట్టలతో గుడిలోకి enter అయ్యారు...

First time గుళ్ళోకి అడుగుపెడుతున్నాడు ఉదయ్..
గుళ్ళో ప్రశాంతమైన వాతావరణం
చూసి చాలా pleasantగా feel అయ్యాడు..

సంధ్య గుడి చూట్టూ ప్రదక్షిణలు చేస్తుంటే..
ఉదయ్ కూడా ఆమె వెనకే గుడి చుట్టూ
తిరిగాడు...

గర్భగుడిలోకి వెళ్ళి దేవుడికి దణ్ణం పెట్టుకుంది
సంధ్య...
ఉదయ్ కూడా కళ్ళు మూసుకుని sincereగా
దేవుడికి దణ్ణం పెట్టుకున్నాడు..
ఉదయ్ దేవుడి వైపు చూస్తున్నాడు..
అతని కళ్ళల్లో భక్తి భావం కనిపిస్తోంది..
Song end అయింది..

-cut to-

Sc. 88 Roads, Bihar Ext/Day

ఉదయ్, సంధ్య రోడ్డుమీదకొచ్చారు..

సంధ్య: ఇప్పుడు అడుగు..
guaranteeగా lift దొరుకుతుంది

ఉదయ్ రియాక్టయ్యి..
vehicle కోసం చూస్తున్నాడు..

ఉదయ్‌తో..

సంధ్య: ship లో అన్నాను చూశావా..
భూమ్మీద మనిద్దరమే వున్నట్టనిపిస్తోంది అని..

ఉదయ్: అయితే..

చూట్టూ చూడు అన్నట్టు సంధ్య సైగ
చేసింది..
ఉదయ్ చూశాడు...
హైవే మీద ఇద్దరే వున్నారు..

నవ్వుతూ..

సంధ్య: ఇప్పుడేమంటావు..

ఉదయ్ కూడా నవ్వి రోడ్డు మీద చూశాడు..

ఒక vehicle వస్తోంది..
ఉదయ్ lift కోసం చెయ్యి పెట్టాడు
Vehicle వున్నట్టుండి puncture అయ్యి
వీళ్ళ ముందుకొచ్చి ఆగింది...
ఉదయ్ రియాక్షన్..
సంధ్య నవ్వుకుంది...
ఉదయ్ కోపంగా చూశాడు..

Vanలోంచి buildup introతో..
రాస్‌బిహారీ దిగుతూ...

బిహారీ: రాస్‌బిహారీ..బీహార్ కా షేర్...

అన్నాడు..

ఉదయ్ అతని దగ్గరికెళ్ళాడు..

బిహారీ అతన్ని కోపంగా చూశాడు..

ఉదయ్: అలా చూడకండి సార్...నేను చెయ్యి పెట్టకపోయినా puncture అయ్యేది...

ఒక second ఆగి

బిహారీ: tyre మార్చాలి...help చేస్తావా

ఉదయ్: తప్పకుండా సార్...

అని ఇద్దరు బండి వైపు వెళ్ళారు..
సంధ్య బిహారీని ఎక్కడో చూశానన్నట్టు
గుర్తుతెచ్చుకోవడానికి ఆలోచిస్తోంది..

రాస్‌బిహారీ బండి tyre మారుస్తున్నాడు...
ఉదయ్ help చేస్తున్నాడు..
రాస్‌బిహారీ చాలా weakగా కనిపిస్తున్నాడు...

బిహారీ: ఎక్కడిదాకా వెళ్ళాలి..?

ఉదయ్: కాశీకి..

బిహారీ: నేనూ అటే వెళ్తున్నాగానీ...దార్లో ఒకచోట ఆగాలి...మీకు ఓకే అయితే నాతో రావచ్చు...

సంధ్య మాకు ok...

ఉదయ్ Tyre fit చేసి లేచాడు

ఉదయ్, సంధ్య ఎక్కబోతుంటే...

బిహారీ: బండిని తొయ్యాలి... లేకపోతే start కాదు..

ఉదయ్, సంధ్య మొహాలు చూసుకున్నారు..

Cut చేస్తే..

ముగ్గురు బండి తోస్తున్నారు...
బిహారీ బండెక్కి start చేశాడు...
ఉదయ్, సంధ్య కూడా ఎక్కారు...

-cut to-

Sc. 89 Roads, Bihar Ext/Day

ఉదయ్, సంధ్య వెనక కూర్చున్నారు..
వెనక ఒక gunny bag వుంది..
రాస్‌బిహారీ drive చేస్తున్నాడు..

బిహారీతో...

సంధ్య: మిమ్మల్ని ఎక్కడో చూశాను..గుర్తురావట్లేదు

బిహారీ: నేను వైజాగ్‌లో వుండేవాణ్ణి..

సంధ్య: ఆ...గుర్తొచ్చింది...ఛత్రపతి దెబ్బకి వైజాగ్ వదిలి పారిపోయింది మీరే కదా...

బిహారీ: ఆడి పేరు గుర్తుచేయద్దు..నాకు మండుకొస్తుంది

సంధ్య: సార్ వైజాగ్‌లో ఒకప్పుడు పెద్ద రౌడీ...

ఉదయ్ సంధ్యని silentగా వుండమని సైగ చేశాడు..

బీహారీ: ఆ బద్మాష్ ఛత్రపతి గాడు లేకపోతే..నేను చాలా happyగా..వైజాగ్‌లో kingలా వుండేవాణ్ణి..

వెనకున్న bag కదిలింది...

ఉదయ్: వెనకాల bagలో ఏదో కదులుతోంది?

బిహారీ బండి ఆపి..దిగి..bagని panతో కొట్టాడు..bag కదలడం ఆగింది..

బిహారీ: అడవిపంది...gayaలో యిచ్చేయాలి..

ముగ్గురు బండి తోశారు...
బీహారీ ఎక్కాడు..
తర్వాత ఉదయ్, సంధ్య ఎక్కారు...
బీహారీ బండి పోనిస్తున్నాడు..

ఫీలయ్యి... బీహారీ: ఫ్చ...యిప్పుడేదో తెలంగాణా
వస్తుందంటున్నారు..
అలా జరిగితే వైజాగ్ capital అవుతుందంట..
నేనక్కడుండుంటే వేరేలా వుండేది...
పాలిటిక్స్‌లో ఎంటరయ్యి సి.యం. కూడా
అయ్యే ఛాన్సుండేది...

Bag మళ్ళీ కదిలింది...
బీహారీ తిరిగి చూశాడు..

సంధ్య: మీరు driving మీద దృష్టి పెట్టండి..
పంది సంగతి మేం చూసుకుంటాం..

ఉదయ్ pan తీసుకుని bag మీద కొట్టాడు..
కదలడం ఆగింది..

బీహారీ: ఆ ఛత్రపతి గాడి వల్ల అంతా
నాశనమయిపోయింది..యిక్కడికొచ్చి యిలా
driverగా బతకాల్సొస్తోంది...

Bagలో మళ్ళీ movement..

సంధ్య: నేను కొడ్తా..
నోర్ముయ్... పంది పంది..

అని సంధ్య bagని కొట్టింది..

ఉదయ్: పంది పందేంటి?

సంధ్య: పందిని పంది అని తిట్టాలంటే అలాగే అనాలి..

మళ్ళీ bagలో movement..

సంధ్య: యిది బాగా మొండి పందిలా వుంది..నువ్వు కూడా రెండు పీకు..

అని సంధ్య కొడుతోంది...
ఉదయ్ కూడా కొడుతున్నాడు..
wideలో బండి వెళ్తోంది...
టంగ్ టంగ్ అని sounds వినిపిస్తున్నాయి..

-cut to-

Sc. 90 Old House, Gaya Ext/Day

బండి యింటి ముందుకొచ్చి ఆగింది..
ముగ్గురు దిగారు...

బీహారీ: ఇక్కడే వుండండి.. bag యిచ్చేసొస్తా..

అని కష్టపడి bag భుజం మీద వేసుకుని..
యింట్లోకి వెళ్ళాడు..
ఉదయ్, సంధ్య waiting...
Time lapseలో బీహారీ తిరిగొచ్చి..
Bag బండిలో పడేసి ఏడవడం start చేశాడు

ఉదయ్: ఏమైంది?

ఏడుస్తూ... బీహారీ: మొత్తం బర్‌బాద్ అయిపోయింది..
చివరిసారి ఒక crime చేసి ఆ
డబ్బుతో ఏదైనా ఇజ్జత్ వున్న business
పెడదామనుకున్నా...వున్న డబ్బు మొత్తం
ఈ kidnapకి ఖర్చుపెట్టేశా..
కానీ మావాళ్ళు వైజాగ్ నుంచి తప్పు మనిషిని
ఎత్తుకొచ్చారంట...అంతా నాశనం
అయిపోయింది..

అని ఏడుస్తుంటే....

ఎంబారసింగ్‌గా ఫీలయ్యి...
Console చేస్తూ.. ఉదయ్: అరె...యిలా ఏడవకండి...
ఏదో ఒకటి సెట్ అవుతుంది...

సంధ్య — అవునండి...కాశీకెళ్ళి గంగలో మునిగితే మీరు పోగొట్టుకున్న డబ్బంతా మిమ్మల్ని వెతుక్కుంటూ వస్తుంది...

బిహారీ రియాక్షన్...
ఏడవడం ఆపి చూశాడు...

ఉదయ్ — నా మాట వినండి..లేవండి...

అని బీహారీని లేపాడు..

ముగ్గురు move అయ్యారు...

-cut to-

Sc. 91 Highway, Bihar Ext/Eve

Travel అవుతున్న బండి highway పక్కన
ఒక చోట ఆగింది..
ముగ్గురు దిగారు...
బీహారీ చెట్టు చాటుకి వెళ్ళాడు..

సంధ్యతో.. ఉదయ్: నేను కూడా యిప్పుడే వస్తా..

అని వెళ్తుంటే...
సంధ్య: ఓయ్...

తిరిగి చూశాడు ఉదయ్..
ముందు ఉదయ్ చెప్పినట్టు..
exaggeratedగా.. all the best...
అనగానే..
ఉదయ్: ఛీ..

అని move అయ్యాడు..
బుష్ వెనకాల బీహారీ pass పోసుకుంటుంటే
ఉదయ్ join అయ్యాడు..
counter cut చేస్తే...
బండిలో gunny bag కదిలింది..
సంధ్య చూసింది..
సంధ్య: ఓయ్...ఈ bag కదుల్తోంది..open చేసేయనా?

ఉదయ్ వెనక్కి తిరిగి చూసి..
బీహారీతో.. ఉదయ్: అన్నయ్యా...అడవిపందిని వదిలేస్తే better కదా

బీహారీ: సరే...

అరుస్తూ సంధ్యతో..

ఉదయ్: bag open చేసేయ్..

సంధ్య bag open చేసింది...

అందులోంచి అభిషేక్ బయటపడ్డాడు..
నోటికి plaster, చేతులు కట్టేసి వున్నాయి..
సంధ్య షాక్...

సంధ్య: అభిషేక్ గారు..మీరేంటిక్కడ?

అభిషేక్ bagలోంచి బయటికి దిగాడు..
సంధ్య అతని కట్లు విప్పుతూ...

సంధ్య: ఆరోజు అన్ని papers మీద సంతకాలు
తీసుకున్నారు..తర్వాత ఫోన్ లేదు ఏం లేదు...
అసలు నా policy ఏవైంది..?

అని ప్లాస్టర్ తీసి

చెప్పండి.. నా policy ఏవయింది..? చెప్పండి..

ఉదయ్ వచ్చాడు..
చిన్న pause..
అభిషేక్ close మీద..
panతో కొట్టే సౌండ్స్...

అభి: అంజలి..అంజలి..అంజలి...

ఉదయ్, సంధ్య రియాక్షన్..

నేను స్కూల్ దుమ్మాకొట్టి అంజలి సినిమా చూసి
బయటికొస్తుంటే slip అయి పడ్డా..తల మీద
దెబ్బ తాకింది..తర్వాత ఏం జరిగిందో
తెలియదు..అవును..నేను ఎక్కడున్నా..
మీరంతా ఎవరు?

ఉదయ్ reliefగా feel అయ్యాడు

| | | |
|---|---|---|
| | ఉదయ్: | overగా కొట్టినట్టున్నాం...<br>పాత దెబ్బ మీద మళ్ళీ మళ్ళీ దెబ్బ పడేసరికి..<br>అన్నీ మర్చిపోయినట్టున్నాడు |
| | సంధ్య: | ఏం చేద్దాం? |
| | ఉదయ్: | మనతో పాటు తీస్కెళ్దాం...పదండి |

నలుగురు బండి తోసి...
ఎక్కారు...
ముందు సీట్లో బిహారీ, అభిషేక్..
వెనక సీట్లో ఉదయ్, సంధ్య...
బండి వెళ్తుంటే..

| | | |
|---|---|---|
| | బీహారీ: | బండికి lights లేవు..<br>night ఎక్కడైనా ధాబాలో ఆగి పొద్దునే వెళ్దాం |
| | అభి | మరి నా స్కూల్... |
| | బీహారీ | leave letter రాసి పంపిస్తా.. |
| | అభి | నేనే వెళ్ళి యిచ్చొస్తా.. |

-cut to-

Sc. 92 Dhaba, Gaya Ext/Night

బీహారీ మందు కొడుతున్నాడు
పక్కన అభిషేక్ పాలు తాగుతున్నాడు..

అభి: అంకుల్..అంకుల్...
అదొక sip తాగొచ్చా..

బీహారీ గ్లాసులో మందు పోసిచ్చాడు
అభిషేక్ cell phone మోగింది
pocketలోంచి బయటికి తీశాడు...
ఛత్రపతి ringtone...
బీహారీ రియాక్షన్...
అభిషేక్ రియాక్షన్..
అతనికి flashes..past గుర్తొస్తోంది..
బీహారీ shiver అవుతున్నాడు..
టక్కున ఫోన్ లాక్కుని కట్ చేశాడు బీహారీ..
అభిషేక్ normal అయ్యాడు

అభి తాగొచ్చా అంకుల్...

బీహారీ ఊ...

అభిషేక్ తాగి face అదోలా పెట్టి

అభి అబ్బా....చేదు..ఎలా తాగుతున్నారంకుల్..

మళ్ళీ cell phone మోగింది..
ఛత్రపతి ringtone...
బీహారీ రియాక్షన్...
అభిషేక్ రియాక్షన్..
అతనికి flashes..
టక్కున cut చేసి ఫోన్ దూరంగా పడేశాడు బీహారీ..
అభిషేక్ normal అయ్యాడు

| | | |
|---|---|---|
| సెల్‌ఫోన్ చూపిస్తూ... | అభి: | రేడియో ఏంటంకుల్.. యింత చిన్నగావుంది |
| | బీహారీ | యిది రేడియో కాదమ్మా.. two in one... |

దూరంగా పడున్న cell phone మోగింది..
ఛత్రపతి ringtone...
బీహారీ రియాక్షన్...
అభిషేక్ రియాక్షన్..
అతనికి flashes...
బీహారీ వెళ్ళి తీసుకునే లోపల..
full ring మోగింది...
అభిషేక్‌కి మొత్తం గుర్తుకొచ్చేసింది..
బీహారీ ఫోన్ కట్ చేయగానే..
అభిషేక్ ఫోన్ లాక్కుని....

| | | |
|---|---|---|
| | అభి: | అభిషేక్... షేకాడిస్తా.. |
| | | నా cell phone దొబ్బేద్దామని చుస్తున్నావా.. |
| అని చూట్టూ చూస్తూ... | | నన్నిక్కడికి ఎవరో తీసుకొచ్చారు... |
| | | వెనకనుంచి ముసుగేసి కట్టేసి |
| | | ఒకచోట పడేశారు... |
| | | తర్వాత చాలా సేవు ఊగుతూనే వున్నా.. |
| | | అక్కడినుంచి ఈడ్చుకుంటూ |
| అభిషేక్ recollect చేసుకుంటుంటే | | యింకోచోట పడేశారు..మీద పెద్ద బరువు |
| visuals వస్తున్నాయి | | పెట్టారు..మళ్ళీ మోసుకుని వెళ్ళి యింకోచోట |
| | | పడేశారు..చాలా సేపు ఊగతూనే వున్నా... |
| | | ఎవరో నా మీదెక్కి తొక్కారు... |
| | | తర్వాత కింద పడేశారు.. |
| | | కంకర రాళ్ళు గుచ్చుకున్నాయి.. |
| | | అసలీ problem అంతా shipyard లో |
| | | ఎవరికోసమో వెతుకుతుంటే మొదలైంది.. |
| | | ఎవరికోసం వెతుకుతున్నానబ్బా... |

| | | |
|---|---|---|
| అని సంధ్యని చూసి.. | | |
| | అభి: | ఆ...ఆవిడకోసమే... |
| | | ఆవిడకి అసలు matter తెలుసో లేదో.. |
| | | సంధ్యగారూ... |
| అని సంధ్య దగ్గరికొస్తుంటే.. | | |
| సంధ్య చూసింది.. | | |
| ఉదయ్ చూశాడు.. tension... | | |
| అభిషేక్ వచ్చి.. | | |
| | | madam..madam.. ఆ రోజే మీకో matter |
| | | చెబుదామని try చేశాను.. కుదర్లేదు.. |
| | | మీ policy.. |
| అంటుండగా.. | | |
| ఉదయ్ సంధ్యని tap చేశాడు.. | | |
| ఆమె తిరిగింది.. | | |
| ఉదయ్ అభిషేక్ తల మీద tea panతో | | |
| కొట్టాడు.. | | |
| సంధ్య తిరిగి అభిషేక్‌తో.. | సంధ్య: | ఆ...నా policy ఏమైంది? |
| | అభి: | అంజలి..అంజలి..అంజలి.. |
| ఉదయ్ relax అయ్యి | ఉదయ్: | దెబ్బలు బాగా heavyగా పడ్డట్టున్నాయి.. |
| | | mind పోయింది... |
| అభిషేక్‌తో.. | | నువ్వెళ్ళి పడుకోమ్మా... |
| | అభి | ఓకే అన్నయ్యా... |
| అభిషేక్ వెళ్ళిపోయాడు | | |

-cut to-

Sc. 92A | Border Location, Gaya | Int/Night

Hero, Heroine...
Song lead scene...

-cut to-

Sc. 93 Foreign Location Ext/Day

Hero, Heroine...
Love Song

-cut to-

Sc. 94 Dhaba, Gaya Ext/Mor

Morning అయింది..
ఉదయ్, సంధ్య లేచారు...
bags తీసుకుని..
బీహారీని, అభిషేక్‌ని తట్టారు..
వాళ్ళిద్దరు ఉలిక్కిపడి లేచారు..

ఉదయ్: ష్...తొందరగా ఇక్కడి నుంచి వెళ్ళిపోవాలి..

బిహారీ ఎందుకు?

ఉదయ్ పదండి...చెప్తా...

నలుగురు నెమ్మదిగా...
ఒక్కొక్కళ్ళు దాక్కుని అక్కడినుంచి
బండి దగ్గరికొచ్చారు..

ఉదయ్, సంధ్య ఒకరినొకరు చూసుకుని
నవ్వుకున్నారు...
బిహారీ, అభిషేక్ రియాక్షన్స్..

బిహారీ అరె...ఏమైంది...ఎందుకు నవ్వుతున్నారు..?

ఉదయ్ ధాబా బిల్లు చాలా ఎక్కువైంది...మనం
కట్టలేం...అందుకే వాళ్ళెవరికీ
తెలియకుండా జంప్...

సంధ్య నవ్వింది..

బిహారీ: వీళ్ళు మామూలోళ్ళు కాదు..దొరికితే కాల్చిపారేస్తారు..

ధాబావాడు: అరే..యే లోగ్ పైసే నహీ దియే... పక్‌డో...పక్‌డో...

అంటూ అరిచాడు...
నలుగురి రియాక్షన్స్...

ఉదయ్: తొందరగా...

అని అరిచాడు...
నలుగురు బండి దగ్గరికి పరిగెత్తారు..
ధాబావాడు గన్ తీసుకున్నాడు...
నలుగురు బండిని గట్టిగా తోశారు...
ధాబావాడు జీప్ దగ్గరికి పరిగెత్తాడు..
ఉదయ్ steering దగ్గర ఎక్కాడు...
సంధ్య ఉదయ్ పక్కన కూర్చుంది..
బీహారీ, అభిషేక్ వెనక ఎక్కి కూర్చున్నారు...
ధాబావాడు జీప్ ఎక్కాడు..
ఉదయ్ బండిని speedగా drive చేస్తూ
అక్కడినుంచి out అయ్యాడు...
ధాబావాడు జీప్‌లో follow అయ్యాడు..

-cut to-

Sc. 95 Roads, Gaya Ext/Day

Chase మొదలయ్యింది..
సంధ్య చాలా excitedగా వుంది..

సంధ్య వాళ్ళొచ్చేస్తున్నారు... fast..fast...

అంటూ ఉదయ్‌ని push చేస్తోంది..
ఉదయ్ ఆమె వైపు ఆశ్చర్యంగా చూసి
బండి fastగా పోనిస్తున్నాడు...
సంధ్య thrill అవుతోంది...నవ్వుతోంది...
villageలో చిన్న chase...
జీప్ దగ్గరికొచ్చేస్తోంది...
అది చూసి...ఉదయ్‌తో..

సంధ్య fast..fast...యింత slow అయితే ఎలా...

ఉదయ్ యిది slowనా...

అంటుండగా..
సంధ్య కాలు ముందుకి జాపి
accelerator తొక్కింది...
బండి speed పెరిగింది...
ఉదయ్ control చేసేలోపు..
బండి రోడ్డు పైన వున్న ఎడ్లబండి మీదికి
ఎక్కి... అలా గాల్లోకి లేచింది...
అందరు tension పడుతుంటే..
సంధ్య మాత్రం thrill ఫీలయ్యి..
నవ్వుతోంది...
తల బయటికి పెట్టి చూసి హుషారుగా అరిచింది

ఉదయ్ ఆమెనే చూస్తున్నాడు..
బండి high speedలో గాల్లో travel అవుతోంది..
జీప్‌వాడు ఉదయ్ వాళ్ళని follow అవ్వలేక రోడ్డు
పైనే ఆగిపోయాడు...
బండి ఎగురుతూ వెళ్ళి పక్కనేవున్న పొలాల్లో
land అవుతుంటే...
బీహారీ, అభిషేక్ భయంతో కిందికి వంగి దాక్కున్నారు...
సంధ్య అరుస్తోంది...
ఉదయ్ సంధ్యని కింద దాక్కోమన్నాడు..దాక్కుంది..
ఉదయ్ కూడా కిందికి వంగాడు...

-cut to-

Sc. 95A　　　　　Fields, Gaya　　　　　Ext/Day

బండి tall grass మధ్య land అయి...
skid అవుతూ ఒకరిని గుద్దుకుంటూ వెళ్ళింది..
అది ఎవరు చూడలేదు..
skid అవుతూ వచ్చి బండి ఒకచోట ఆగింది..
దుమ్ము బాగా లేచింది...
చిన్న pause..
నలుగురు slowగా పైకి లేచారు..
safeగా వున్నామా అని చూసుకున్నారు...
wind shield మీద dead body చూసి సంధ్య
భయంతో అరిచింది...
ముగ్గురూ చూసి భయపడ్డారు...
ఒక్కొక్కళ్ళు నెమ్మదిగా బండి దిగారు...
ఉదయ్ బండిని వెనక్కి నెట్టమన్నట్టు సైగ చేశాడు..
నలుగురు కలిసి tensionతో బండిని నెడుతూ
grassలోంచి బయటికి తెచ్చారు..
ఉదయ్ నెమ్మదిగా అడుగులేస్తూ dead body
దగ్గరికి వచ్చి చూస్తే...
అది ఒక బొమ్మ...

ఉదయ్　　బొమ్మ

అనగానే ముగ్గురు relax అయ్యారు...
ఉదయ్ బొమ్మని పక్కన పడేశాడు...

బీహారీ బండి bonnet తెరిచి check
చేస్తుంటే..

సంధ్య అబ్బా...ఎంత భయపడ్డానో...
ఏదో చిలిపిగా దొంగతనం చేస్తే thrillingగా
వుంటుందనుకున్నా..
కానీ ఏకంగా murder caseలో యిరుక్కుని
జైలుకెళ్ళాల్సొస్తుందేమో అనిపించింది..

అంటు casualగా బొమ్మ మీద కూర్చుంది...
చేతికి కరెన్సీ నోట్లు తగిలాయి...
ఆశ్చర్యపోయింది...

సంధ్య ఓయ్.... డబ్బు...

అనగానే ముగ్గురు చూశారు..
ఉదయ్ బొమ్మ పట్టుకుని చింపాడు..
చూస్తే... అందులో నోట్ల కట్టలు..
అందరు ఆశ్చర్యపోయారు...

బీహారీ ఎవడో black money ఎక్కువై యిక్కడ
దాచుంటాడు..

సంధ్య కాశీకెళ్తున్నాం కదా...అందుకే మంచి జరిగింది

బిహారీ రియాక్షన్...

సంధ్య ఆ డబ్బుని నలుగురి మధ్య
సమంగా పంచింది...

| | | |
|---|---|---|
| happyగా.. | బీహారీ | ఈ డబ్బుతో ఏదైనా బిజినెస్ పెట్టుకుని<br>బుద్ధిగా బతుకుతా...<br>హే భగవాన్...నన్ను రక్షించావు... |
| | అభి | నేను chocolates, ice creams<br>కొనుక్కుంటా... |
| ఉదయ్‌తో.. | సంధ్య | నీ దగ్గరుంటే అదీ యిదీ అని wasteగా<br>ఖర్చు పెట్టేస్తావు..నా దగ్గరుండనీ.. |

అని ఉదయ్ portion తీసుకుంది..
ఉదయ్ చిన్నగా నవ్వాడు..

| | | |
|---|---|---|
| | సంధ్య | దీంతో యింటి అప్పు మొత్తం ఒకేసారి<br>తీర్చేయొచ్చు.. |

అని happyగా ఫీలయ్యింది....
ఉదయ్ ఆమెని చూసి happyగా ఫీలయ్యాడు..

-cut to-

Sc. 96 Ganges, Varanasi Ext/Eve

Sunset time...
aerial shotలో...
Varanasi, Ganges...establishment..
గంగా నదిలో బీహారీ, అభిషేక్ మునిగి లేచారు...
అభిషేక్ తలకి బిందె తగిలింది...
అతని రియాక్షన్...
అటు యిటు చూశాడు...

ఘాట్ దగ్గర..
సంధ్య చాలా emotionalగా అస్థికలు గంగలో
కలిపింది...
ఉదయ్ కూడా emotionalగా ఫీలయ్యాడు...
సంధ్యకి ఏడుపు తన్నుకొచ్చింది..
ఉదయ్ ఆమెని దగ్గరికి తీసుకుని
ఓదార్చాడు..
బీహారీ, అభిషేక్ ఎంటరయ్యారు...

సంధ్య
యిక్కడికి రావడం నా lifeలో కుదరదనుకున్నా
యిప్పుడు నా బాధ్యత తీరింది...
పెద్ద బరువు దిగిపోయినట్టుంది...

ఉదయ్‌తో..
యిదంతా నీవల్లే..చాలా thanks..
అయామ్ సో happy..

ఉదయ్ రియాక్షన్...

సంధ్య కూర్చుండిపోయి..

| | | |
|---|---|---|
| | సంధ్య | కానీ..వచ్చిన రూట్లోనే యింటికి వెళ్ళాలంటే నావల్ల కాదు.. |

అని టైర్డ్‌గా వాలుతూ పైకి చూస్తూ..

మనం కూడా పక్షులయితే ఎంత బావుండేదో?

ఉదయ్ రియాక్షన్..
ఫోన్ తీసి పక్కకెళ్లి dial చేసి
మాట్లాడుతున్నాడు...

| | | |
|---|---|---|
| | ఉదయ్ | యా...dasashwamedh ghat.. ఇట్స్ అర్జంట్... |

అని ఫోన్ కట్ చేశాడు..

| | | |
|---|---|---|
| | ఓ.బి. | ఉదయ్.. |

అని వినిపించి ఉదయ్ తిరిగి చూశాడు..
అభిషేక్ వున్నాడు..

| | | |
|---|---|---|
| షాకయ్యి.. | ఉదయ్ | నీకు.. |
| | అభి | నాకంతా గుర్తొచ్చేసింది...కంగారు పడకు.. ఆ అమ్మాయికి చెప్పనులే... తను నీవల్ల చాలా happyగా వుంది.. నీ ప్రేమ చాలా గొప్పది ఉదయ్... |

tiredగా వున్న సంధ్య..
ఒక పక్కన కొందరు ఒక శవం మీదున్న
gold కోసం గొడవ పడుతుంటే చూసింది...
చాలా బాధగా ఫీలయ్యింది...
ఏదో ఆలోచనలో పడింది..

ఉదయ్ సంధ్య దగ్గరికొచ్చి..

ఉదయ్ — సంధ్య...బయల్దేరదాం పద

సంధ్య — ఎలా వెళ్తున్నాం?

ఉదయ్ — బండొస్తుంది...

disappointedగా... సంధ్య — బండా...

కట్ చేస్తే...

ఉదయ్, సంధ్య ముందు helicopter దిగింది...
సంధ్య ఆశ్చర్యపోతూ ఉదయ్ వైపు చూసింది...

సంధ్య — దీంట్లో వెళ్తున్నామా...!

అవునన్నట్టు ఉదయ్ చిన్న smileతో nod..

సంధ్య — ఎలా arrange చేశావు...

ఉదయ్ — ష్... ఏం మాట్లాడకు..పద

సంధ్య helicopter ఎక్కింది...

| | | |
|---|---|---|
| అభిషేక్‌తో... | ఉదయ్ | నువ్వు రావట్లేదా... |
| | అభి | అక్కడ vizagలో చూసుకోవడానికి మా శిష్యుడు బాగా prepare అయ్యాడు... నేనిక్కడే వుండిపోతా... |
| | బిహారీ | మేమిద్దరం కలిసి insurance agency పెట్టుకుంటాం... |

ఉదయ్ అభిషేక్ shake hand యిచ్చుకున్నారు...
బీహారీకి కూడా shake hand యిచ్చాడు..
ఉదయ్ helicopter ఎక్కాడు...
అది గాల్లోకి లేచింది...

-cut to-

Sc. 97 Moving Helicopter Ext/Eve

ఉదయ్, సంధ్య helicopterలో వున్నారు..
సంధ్య చేతిలో వున్న bagలో నోట్ల కట్టలున్నాయి..

సంధ్య

పరాయి వాళ్ళ సొమ్ము మనకి
అవసరమంటావా...కష్టపడితే యింతకంటే
ఎక్కువ మనం సంపాదించగలుగుతాం...

అని సంధ్య నోట్లు తీసి..
ఉదయ్ చూస్తుండగా బయటికి విసిరేసింది...
ఉదయ్ రియాక్షన్...
currency నోట్లు గాల్లో ఎగురుతున్నాయి...
సంధ్య ఉదయ్ ఒళ్ళో పడుకుంది...
helicopter travel అవుతోంది..

-cut to-

Sc. 98 Heroine House & Bedroom E-I/Night

ఇంటి దగ్గర open చేస్తే..
back shotలో ఉదయ్ సంధ్యని మోసుకుంటూ
enter అయ్యాడు...
వెనకాల ఆటో pass అయింది....
ఉదయ్ మోసుకుని వెళ్తుంటే...
సంధ్య కళ్ళు తెరిచి.. యింటిని చూసింది..
ఉదయ్‌ని చూసి చిన్నగా smile చేసింది..

| | | |
|---|---|---|
| నిద్రమత్తులో... | సంధ్య | అసలా helicopter...ఎలా? |
| | ఉదయ్ | ష్.. |

అని...

ఉదయ్ లోపలికి వచ్చి..
సంధ్య గదిలో ఆమెని మంచం మీద
పడుకోబెట్టాడు...
సంధ్య అతని వంక tiredగా చూస్తోంది..
ఉదయ్ ఆమె కళ్ళు మూసి..
bed sheet కప్పాడు...

-Dissolve-

Sc. 99 Heroine House Ext/Mor

ఉదయ్ nurseryలో మొక్కలకి నీళ్ళు పోయడానికి
ready చేస్తుంటే...
బయట ఆటో వచ్చి ఆగింది...
ఉదయ్ చూశాడు...
ఆటోలోంచి సత్య పిల్లలు దిగి...
లోపలికి పరిగెత్తుకుంటూ వచ్చారు...
ఉదయ్ వాళ్ళని చూసి happyగా ఫీలయ్యాడు...
ఉదయ్‌ని చూసి చాలా excite అయ్యారు...

| | | |
|---|---|---|
| ఉదయ్‌ని hug చేసుకుంటూ... | శ్రీ/విజ్జి | hey...christmas holidays.... four days...enjoy... |
| | పిల్లలు | సంధ్యక్కా..సంధ్యక్కా.. |

అని అరిచారు..
సంధ్య బయటికి వచ్చింది...
పిల్లల్ని చూసి happyగా ఫీలయ్యింది...
పిల్లలు సంధ్యని hug చేసుకున్నారు...

| | | |
|---|---|---|
| | భాగ్య | అక్కా...ఈ సారి అమ్మ రాలేదు... నేనే తీసుకొచ్చా వీళ్ళని |
| ఉదయ్‌తో... | శ్రీ | ఉదయ్...యిప్పటికైనా అక్కకి నీ love matter చెప్పావా..లేదా.. |

సంధ్య రియాక్షన్..

| | | |
|---|---|---|
| సంధ్యని చూస్తూ... | ఉదయ్ | అది...అది.. |

సంధ్య అంటే summer holidays అప్పుడే
నీ mindలో యిదంతా వుందన్నమాట...

ఉదయ్ రియాక్షన్..

ఒకే యింట్లో వుంటూ
అందరికీ తెలుసు...
నాకు మాత్రం తెలియదు...

ఉదయ్: అబ్బే...అదేం లేదు...
నీకు birthday రోజు చెప్పా కదా...
దానికి ముందు రోజే వీళ్ళకి కూడా
తెలిసింది..అంతే...

సంధ్య నిజం చెప్పు

అంటూ సంధ్య మీదికొస్తుంటే..
ఉదయ్ ఆమె పైన water spray చేశాడు..
సంధ్య కూడా అతని మీద నీళ్ళు పోసింది..
పిల్లలు కూడా join అయ్యారు..
అందరు నీళ్ళు spray చేసుకుంటూ ఆడుకుంటున్నారు...

-cut to-

Sc. 100 Middle Class House-1 Ext/Day

ఉదయ్, సంధ్య colonyలో
middle class యింటికి వచ్చారు..

లోపలికి చూస్తూ.. సంధ్య uncle..uncle..

లోపలినుంచి.. ఓ.బి ఎవరు?

సంధ్య నేను..మొక్కల సంధ్యని అంకుల్...

లోపలినుంచి uncle, అతని భార్య,
అమ్మాయి షాక్‌తో బయటికొచ్చారు..
ఉదయ్, సంధ్యని చూశారు..

సంధ్య uncle..రేపు మా యింట్లో christmas
party grandగా చేసుకుంటాన్నాం..
మీరు ముగ్గురు definiteగా రావాలి.

అని ఇద్దరు కదిలారు...
uncle వాళ్ళు blankగా చూస్తున్నారు...

•

-cut to-

.

Sc. 100A Old Man's House Ext/Day

ముసలాయన: ఏంటీ..partyయా...
నువ్వు యిస్తున్నావా?!

-cut to-

Sc. 100B Rich House Ext/Day

సంధ్య rich ladyని hug చేసుకుని
వదిలి..

సంధ్య అవునండి..మీరు తప్పకుండా రావాలి...

ఆవిడ blankగా చూస్తోంది..

-cut to-

Sc. 100C Middle Class House-2 Ext/Day

సంధ్యని చూసి Middle aged person
కంగారుపడ్డాడు..

సంధ్య

నేనేం గొడవకి రాలేదండి..

అని ఒక envelope యిస్తూ..

యిది మీ అమ్మాయి పెద్దమనిషి అయిన
occasion కోసం...

ఇంకో envelope యిస్తూ...

యిది మీ అబ్బాయి వడుక్కి..

అని యిచ్చి..

పేద్ద sound system పెట్టిస్తున్నా..
అందరం enjoy చేద్దాం.. రండి...

అతని shocking reaction..

-cut to-

Sc. 100D | Colony Street | Ext/Day

Halfwayలో...

కుర్రాడు 1 మేం వచ్చేస్తాం...don't worry..

సంధ్య thanks...

ఉదయ్‌ని చూపిస్తూ... సంధ్య ఇతను ఉదయ్ అని...

కుర్రాడు 2 తెలుసు...

సంధ్య రియాక్షన్..
ఉదయ్ రియాక్షన్..

కుర్రాడు 2 అతను కాలనీకొచ్చింది మీ కోసమే అని
తెలుసు..
మిమ్మల్ని చాలా లవ్ చేస్తున్నాడనీ తెలుసు...

ఉదయ్ వైపు చూస్తూ.. సంధ్య అంటే యిక్కడికి రావడం రావడమే ఈ
planతో వచ్చావన్నమాట

ఉదయ్ అదేం లేదు...

సంధ్య ఒకే కాలనీలో వుంటున్నాం..
వీళ్ళకి తెలుసు కానీ.. నాకు మాత్రం తెలీదు..

ఉదయ్ అబ్బే..నీ birthdayకి ముందు పిల్లలకి
తెలిసింది కదా... దానికి ఒక రోజు ముందే
వీళ్ళకి తెలిసింది..

సంధ్య నిన్నూ...

అంటూ మీదికొస్తే..

ఉదయ్ పరిగెత్తాడు..
సంధ్య తరిమింది..

-cut to-

| Sc. 101 | Heroine House | Ext/Night |
|---|---|---|

యింటి ముందు christmas star వెలుగుతోంది..
నర్సరీ మధ్య పెద్ద christmas tree
decoratedగా వుంది.
మిగతా యిల్లంతా decoratedగా వుంది
table మీద cake వుంది..
neighbours అందరు వున్నారు...
కృష్ణుడు కూడా వున్నాడు...

| | | |
|---|---|---|
| guestsని ఉద్దేశించి.. | సంధ్య | మీరందరు వచ్చినందుకు నాకు చాలా happyగా వుంది..యిన్ని రోజులు నేనేం miss అయ్యానో నాకిప్పుడు అర్థమవుతోంది.. celebrations value ఏంటో తెలిసింది.. |
| ఉదయ్‌ని చూస్తూ.. | | ఓ మంచి friend వల్ల.. |
| అందరితో.. | | మీకు నావల్ల ఇబ్బంది కలిగినందుకు నన్ను క్షమించండి..ఇక మీద ప్రతి పండగనీ, ప్రతి eventని మనం కలిసే celebrate చేసుకుందాం.. |

అందరు emotionalగా ఫీలయ్యారు..
సంధ్య switch on చేసింది..
చెట్ల మధ్య paper bombs blast అయ్యాయి..
papers గాల్లో ఎగురుతున్నాయి..
speakers నుంచి music play అవుతోంది..

అందరు        హే...

అని అరుస్తూ gather అయ్యారు..
cake cut చేసి తినిపించుకున్నారు..
happy atmosphere..

డాక్టర్ మావయ్య gate దగ్గర enter అయ్యాడు..
కృష్ణుడు ఆయన్ని చూసి receive చేసుకుని

కృష్ణుడు        లోపలికి రండి..

మావయ్య చూస్తే..
ఉదయ్, సంధ్య చాలా happyగా
నవ్వుకుంటూ వున్నారు..

మావయ్య        పర్లేదు..నేనొస్తా..

అని తృప్తిగా అక్కడినుంచి  వెళ్ళిపోయాడు..

-Dissolve to-

Sc. 101A Heroine House Int/Night

హాల్లో...

సంధ్య ఏం చేస్తున్నారు..నేను లోపలికొచ్చేస్తున్నా..

kitchenలోంచి apronలో బయటికొచ్చి..

ఉదయ్ అక్కడే వెయిట్ చెయ్యి...special item
రెడీ అవుతోంది..

అని లోపలికెళ్ళాడు..

సంధ్య eagerగా wait చేస్తూ..

సంధ్య ఆకలేస్తోంది..

బయటికొచ్చి.. ఉదయ్ two minutes...

అని లోపలికెళ్ళాడు...

చిన్న పాజ్...

door తీసుకుని బయటికొచ్చి..

ఉదయ్ ready..

అని చూశాడు...
ఉదయ్ రియాక్షన్...
high speedలో dish పడేసి పరిగెత్తాడు...

-cut to-

Sc. 101B Roads, Vizag Ext/Night

Ambulance passing shot...

-cut to-

Sc. 102 Apollo Hospital Ext/Night

Ambulance reaches Apollo hospital...

-cut to-

## Sc. 102A		Apollo Hospital		I-E/Mor

Hospital ముందు ఒక కారొచ్చి speedగా ఆగింది..
డాక్టర్ మావయ్య దిగి fastగా నడుచుకుంటూ
లోపలికి వచ్చి ఒకరిని అడిగాడు..
ఉదయ్ ఒకచోట ఒంటరిగా వున్నాడు...
మావయ్య ఎంటరయ్యాడు..
మావయ్యని చూసి..
కోపంగా approach అయ్యి...
ఆయన collar పట్టుకుని..

ఉదయ్		ఎందుకు మావయ్యా..ఎందుకు..
ఎందుకు నాకు నిజం చెప్పలేదు..

helpless moodలో..		మావయ్య		చెప్పలేకపోయానురా..
నా వల్ల కాలేదు...

ఉదయ్ రియాక్షన్...

సంధ్య disease బయటపడ్డప్పుడే చాలా
advanced stageలో వుండింది..అప్పటికే
chest cavityకి spread అయిపోయింది..
radiationకి..chemotherapyకి
respond అవ్వని stage అది..
ఒకవేళ అవి చేసినా జుట్టు ఊడి,
weak అయిపోయి, చాలా physical torture
అనుభవించేది కానీ cure అయ్యేది కాదు

ఉదయ్ రియాక్షన్..

తను ఎంత సెన్సిటివో నాకు తెలుసు..
నువ్వు తనని ఎంతగా ప్రేమిస్తున్నావో
తెలుసు...అందుకే, మీ యిద్దరికి ఈ విషయం
చెప్పకపోవడమే better అనిపించింది..

| | | |
|---|---|---|
| ఉదయ్ చిన్నగా ఫీలయ్యాడు | | |
| \| | మావయ్య | మీ అమ్మకి నాలుగు నెలలే మిగిలున్నాయని<br>తెలిసినప్పుడు ఆ నాలుగు నెలల్లో తనని<br>ఎలాగైనా కాపాడాలని try చేశాం..<br>రకరకాల treatments కోసమని తనకి<br>మిగిలిన ఆ కొద్ది టైం కూడా<br>hospitalలోనే వుంచేశాం..<br>దాని బదులు ఆ నాలుగు నెలలూ తనకి ఏం<br>చేయాలనుందో అడిగి చేసుంటే బావుండేది..<br>సంధ్య విషయంలో ఆ తప్పు జరక్కూడదని... |
| ఉదయ్ కళ్ళలో నీళ్ళు..<br>తట్టుకోలేక యిటు తిరిగాడు...<br>ఎదురుగా సత్య పిల్లలున్నారు...<br>ఉదయ్ రియాక్షన్... | | |
| కంగారుగా ఉదయ్‌తో.. | భాగ్య | అక్కకి ఏమయింది..? |
| ఒక్క క్షణం ఆలోచించి...<br>కళ్ళు తుడుచుకుంటూ.. | ఉదయ్ | ఏం లేదు...<br>మొన్న పదిరోజులు తిరిగొచ్చాంకదా..<br>infection అయిందంట..<br>డాక్టర్ rest తీసుకోమన్నాడు..అంతే.. |
| | శ్రీ | మమ్మల్ని అక్క దగ్గరికి తీస్కెళ్ళు..? |

| | | |
|---|---|---|
| ఉదయ్ | ఇప్పుడు disturb చేయొద్దమ్మా..<br>జ్వరం తగ్గిపోగానే అందరం వెళ్దాం..<br>ఓకేనా.. |
| శ్రీ | మరి..జ్వరం రేప్పొద్దున్నకి తగ్గించెయ్యాలి.. |

ఉదయ్ రియాక్షన్..
మావయ్య వైపు చూశాడు...
మావయ్య రియాక్షన్...
ఉదయ్ బ్రేక్‌డౌన్ అవుతూ...
అక్కడ వుండలేక out అయ్యాడు..

Corridorలో నడుస్తున్నాడు...
control చేసుకోలేకపోతున్నాడు...
Corridorలు దాటుకుంటూ..
నడుస్తూ...నడుస్తూ...
వుండబట్టలేక బయటికి పరిగెత్తాడు..

-cut to-

Sc.103 Forest Area Ext/Mor

ఉదయ్ uncontrollableగా పరిగెత్తాడు...
ఎవరూ లేని చోటికెళ్లి burst అయ్యి ఏడ్చాడు..

-Lead to Song-

Sc.104 Heroine House, Diff. Loc. Int-Ext/Day

Pathos Song...

ఉదయ్ బాధతో సంధ్య గదిలో వస్తువుల్ని
చూడడం...
ఆ వస్తువులు life long వుంటాయి కానీ సంధ్య
మాత్రం వుండదు అని ఫీలయ్యి ఏడవడం..

ఉదయ్ father photo వైపు చూస్తున్నాడు...
అతని కళ్ళలో నీళ్ళు...చూస్తూ దణ్ణం పెట్టాడు

ఉదయ్ సిగరెట్ తాగుతున్నాడు...

ఉదయ్ బీచ్‌లో anchor దగ్గర dullగా
కూర్చునివున్నాడు

పిల్లలు legs cross చేసే ఆట ఆడుతున్నారు..
అది చూసి..

సంధ్య ఏయ్...అలా చేయకూడదు..
ఆయుష్షు తగ్గిపోతుంది..

ఉదయ్ రియాక్షన్..

-cut to-

Sc.105 Apollo Hospital Int/Day

ఉదయ్ సంధ్య రూం దగ్గరికి వచ్చేసరికి..
సంధ్య disease గురించి ఉదయ్‌కి చెప్పిన
డాక్టర్ ఎదురొచ్చాడు..
ఇద్దరు చూసుకున్నారు...
reactions...
డాక్టర్ out అయ్యాడు...
ఉదయ్ కంగారు పెరిగి..
రూంలో సంధ్య దగ్గరికి వెళ్లాడు..
చూస్తే..సంధ్య normalగా వుంది..
ఉదయ్‌ని చూసి ఏమీ మాట్లాడలేదు..
ఉదయ్ కూడా ఏమీ మాట్లాడకుండా
వెళ్ళి బత్తాయి juice పిండుతున్నాడు...
ఇద్దరి మధ్య సైలెన్స్..

సంధ్య — పిల్లలకి train ఎన్నింటికి?

ఉదయ్ — ఆరింటికి..

సంధ్య — అప్పటిదాకా నేనుంటాన్లే...

ఉదయ్ రియాక్షన్...
సంధ్యకి విషయం తెలిసిపోయిందని
అర్థమయి...break down అయిపోయాడు..
సంధ్య దగ్గరికెళ్ళి ఏడ్చాడు..

console చేస్తూ...

సంధ్య — డాక్టర్ చెప్పాడు ఉదయ్...
అప్పుడే treatment తీసుకున్నా బతికే
chance వుండేదికాదన్నాడు...

ఉదయ్ యింగా breakdown అయ్యాడు..
ఏడుస్తున్నాడు..

| | | |
|---|---|---|
| console చేస్తూ... | సంధ్య | ఏడవకు ఉదయ్...<br>డెబ్భయ్ ఏళ్ళు బతికినా చూడలేని<br>life ఒక వారంలో నాకు చూపించావు..<br>చాలా చాలా ఆనందంగా వుంది..<br>please...ఏడవకు ఉదయ్... |
| ఏడుస్తూ.. | ఉదయ్ | మా నాన్న ఎప్పుడూ మా అమ్మని బాగా<br>చూసుకోలేదు..అమ్మ చివరి రోజుల్లో<br>hospitalలో వున్నప్పుడు కూడా ఆయన డబ్బు<br>సంపాదనలో busyగా వున్నాడు..<br>అందుకే ఆయన చచ్చిపోయినప్పుడు<br>నాకు ఏడుపు రాలేదు..<br>నేను నిన్ను చాలా బాగా<br>చూసుకోవాలనుకున్నాను..<br>నీతో కలిసి లైఫ్ లాంగ్ happyగా jollyగా<br>వుందామనుకున్నాను... |
| | సంధ్య | ఎప్పుడూ అలాగే వుంటామన్న guarantee<br>వుందా? పెళ్ళయిన తర్వాత నువ్వు మారొచ్చు..<br>నేను మారొచ్చు..మనిద్దరి మధ్య గొడవలు<br>రావొచ్చు.. ఏవైనా జరగొచ్చు..<br>అప్పుడు ఇదే feeling వుంటుందన్న<br>guarantee లేదు..<br>అలా జరిగి నేను నిన్ను hate చేస్తున్నప్పుడు<br>వెళ్ళిపోవడం కంటే love చేస్తున్నప్పుడు<br>వెళ్ళిపోతేనే ఈ memories<br>sweetగా వుండిపోతాయి.. |

సంధ్య: Everything has to be short and sweet..

ఇద్దరు ఎమోషనల్ అయ్యారు..

నాకిక్కిడ వుండాలని లేదు..
తీస్కెళ్ళిపో ఉదయ్..

-cut to-

## Sc. 106 Railway Station Ext/Eve

| | | |
|---|---|---|
| Train horn మోగింది..<br>సంధ్య కళ్ళల్లో నీళ్ళు...<br>ఉదయ్ కళ్ళు కూడా చెమ్మగిల్లివున్నాయి.. | | |
| సంధ్యతో.. | శ్రీ | ఎందుకక్కా..ఏడుస్తున్నావు...? |
| సంధ్య ఉదయ్‌ని చూసి పిల్లలకి<br>చెప్పమన్నట్టు సైగ చేసింది.. | | |
| పిల్లలతో.. | ఉదయ్ | నేను చెప్తా రండి.. |
| అని పిల్లలని దగ్గరికి తీసుకుని.. | | మీకో కథ చెప్తా వినండి.. |
| పిల్లలు వింటున్నారు.. | | |
| | | దేముడు బోల్డన్ని మట్టిబొమ్మలు చేసి..<br>రంగులు వేసి..ప్రాణం పోసి పంపిస్తాడు..<br>ఆ బొమ్మలే మనం...అందులో ఒక బొమ్మ<br>పేరూ సంధ్య అని పెట్టాడు.. |
| | శ్రీ | నాకు తెలుసు..అక్క. |
| | ఉదయ్ | ఆ..అవును..అక్కని చూసి..దేముడు<br>సంధ్యా..సంధ్యా..నువ్వు నాకు చాలా<br>నచ్చావు..యిక్కడే వుండిపో అనన్నాడు..<br>అలా ఎలా..కొన్నాళ్ళయినా కిందకెళ్లాలి కదా..<br>పిల్లలకి పాఠాలు చెప్పాలి కదా అంది.. |

| | | |
|---|---|---|
| | విజ్జి | ఆ..ఆ పాఠాలు మాకే... |
| | సంధ్య | అవును...అప్పుడు దేవుడు అక్కతో..<br>సరే  వెళ్ళు..ఆ పాఠాలు అయిపోగానే<br>తిరిగి నా దగ్గరికొచ్చెయ్యాలి..అనన్నాడు..<br>కాబట్టి శ్రద్ధగా వినండి..<br>జీవితంలో చాలా ధైర్యంగా వుండాలి..<br>దేనికీ భయపడకూడదు..రేపటి కోసం<br>జాగ్రత్త పడాలి.. నిన్నటి పాఠాలు<br>గుర్తుపెట్టుకోవాలి..<br>ఇవ్వాల్టిని మర్చిపోకుండా enjoy చెయ్యాలి..<br>యిదే అక్క మీకు నేర్పాలనుకునే ఆఖరి పాఠం.. |
| పిల్లలు సంధ్యని చూశారు..<br>సంధ్య తలూపింది.. | | |
| | భాగ్య | అంటే..నువ్వు దేముడి దగ్గరికి<br>వెళ్ళిపోతున్నావా అక్కా? |
| | సంధ్య | అవునమ్మా..నా time అయిపోయింది.. |
| పిల్లలకి ఏడుపొస్తోంది...<br>ఉదయ్ reaction... | | |
| కళ్ళలో నీళ్ళతో.. | సంధ్య | ధైర్యంగా వుండాలని చెప్పాడు కదా.. |
| అని భాగ్యతో.. | | ఇకమీదట చెల్లెళ్ళ బాధ్యత నీదే..<br>నువ్వే వాళ్ళకి అన్నీ నేర్పించాలి.. |

ఉదయ్: మీ అమ్మకిప్పుడే ఈ విషయం చెప్పొద్దు..

భాగ్య: అలాగే...
మాకీ విషయం తెలిస్తే డిస్టర్బ్ అవుతామని
అక్క ఫీలింగ్...కానీ పొద్దున లేస్తే టీవీలో
న్యూస్ ఛానల్స్‌లో యిలాంటివి చాలా
చూస్తాం మేము...

ఉదయ్, సంధ్య రియాక్షన్స్...

పిల్లల్ని Train ఎక్కించారు..
Train కదిలింది..
పిల్లలు చేతులూపుతున్నారు..
ఉదయ్, సంధ్య emotionalగా చేతులూపారు...

-Dissolve-

| | | |
|---|---|---|
| Sc. 107 | Heroine House | Int/Night |

రాత్రి పన్నెండవుతోంది..
ఉదయ్ ఏదో పన్లో వున్నాడు..

| | | |
|---|---|---|
| | ఓ.బి. | ఉదయ్..ఉదయ్.. |
| అని వినిపించి..<br>కంగారుగా సంధ్య గదిలోకొచ్చాడు.. | | |
| సంధ్యతో.. | ఉదయ్ | ఇంకా పడుకోకుండా ఏం చేస్తున్నావు.. |
| smile యిచ్చి..<br>time చూసి | | |
| | సంధ్య | twelve అయింది..<br>happy birthday ఉదయ్.. |
| ఉదయ్ reaction... | | |
| | | నీ next birthdayకి నేనుంటానో లేదో<br>తెలీదు..అందుకే ఈ birthday నీకు<br>ఎప్పటికీ గుర్తుండాలని..<br>నెలకో gift చొప్పున twelve gifts.. |
| అని ఒక్కో gift యిస్తూ.. | | ...<br>...<br>...<br>...<br>...<br>...<br>...<br>చెట్టు..<br>(11) ఇల్లు.. |

సంధ్య: ఈ eleven gifts నా taste ప్రకారం..
long lasting..
ఈ twelfth gift నీ taste ప్రకారం..
short and sweet...
i love you ఉదయ్..
వున్నంతకాలం నీతో happyగా వుంటా..

ఉదయ్ emotionalగా సంధ్యని hug
చేసుకున్నాడు..
ఇద్దరి మధ్య చిన్న emotional feeling..
సంధ్య separate అయ్యి..

సంధ్య ప్రతి సంవత్సరం నీ birthday pubలో
enjoy చేస్తావు కదా..
పద వెళ్దాం

-cut to-

Sc.108 Beach, Vizag Ext/Night

Orchestrated music RRలో వస్తోంది..
బీచ్‌లో ఓపెన్ చేస్తే..
ఉదయ్, సంధ్య ఎంటరయ్యారు..

| | | |
|---|---|---|
| ఆశ్చర్యంగా.. | సంధ్య | అదేంటి..పబ్‌కి వెళ్దామంటే యిక్కడికి తీసుకొచ్చావు..? |
| | ఉదయ్ | న్యూ ఇయర్‌కి నీకు యిక్కడుండడం యిష్టం అన్నావు కదా.. |

సంధ్య excite అయింది..

ఇద్దరు ఒక చోట కూర్చున్నారు..
New year atmosphere...
crackers blasts..

| | | |
|---|---|---|
| ఆకాశం వైపు చూసి.. | సంధ్య | కాస్సేపట్లో పర్షం పడుతుంది చూడు.. |

ఉదయ్ ఆకాశం వైపు చూశాడు..
ఇద్దరు anticipationతో వున్నారు...

| | | |
|---|---|---|
| | సంధ్య: | you're my first and last love... |

ఉదయ్ రియాక్షన్...

orchestrated music continues....
Transition...
Flash back ends...

Sc.109 Beach, Vizag Ext/Eve

Present day...
Beachలో కూర్చుని వున్నాడు ఉదయ్..
New year celebration atmosphere....
cracker blasts...
వర్షం మొదలయ్యింది..
ఉదయ్ happyగా నవ్వుతూ వర్షంలో
తడుస్తూ పైకి చూశాడు..

v.over first love అనేది ఎవరికైనా చాలా గొప్ప feeling...అంత easyగా మర్చిపోయే విషయం కాదు.. especially when she's not with you...అమ్మాయి నాకు దూరమయినా.. ప్రతి సాయంత్రం తనని చూసుకునే అవకాశం వుంది..ఎందుకంటే..తన పేరు..సంధ్య... చాలా అందంగా వున్నా కాస్సేపే వుంటుంది..కానీ ప్రతి రోజు వస్తుందన్న hope వుంది..

Sunset అవుతుంటే ఉదయ్ చూస్తున్నాడు..

-cut to-

Sc.110 PUB Int/Night

New year partyలో..

ఉదయ్‌తో..

సంధ్య: happy birthday..
happy new year...
and…good bye

అని వెళ్ళిపోయింది..

ఉదయ్ చిన్న smileతో అలా
చూస్తుండిపోయాడు..

-Freeze...Fade out-

**The End**